Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

రాజధాని వార్తలు

RAJADHANI VARTALU




అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 334 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

ఆదివారం, 23 - 8 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

# నెల్లూరులో ఘనంగా 'ఆంధ్రప్రదేశ్ మీడియం, స్మాల్ డైలీ అండ్ పీరియాడికల్స్ జర్నలిస్ట్స్ అసోసియేషన్' లోగో ఆవిష్కరణ






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** చిన్న, మధ్యతరహా దినపత్రికలు మరియు పీరియాడికల్స్ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమమే ధ్యేయంగా ఏర్పడిన 'ఆంధ్రప్రదేశ్ మీడియం, స్మాల్ డైలీ అండ్ పీరియాడికల్స్ జర్నలిస్ట్స్ అసోసియేషన్' అధికారిక లోగోను నెల్లూరులో APWJF మహాసభ నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖులు మాజీ మంత్రి ప్రస్తుత సర్వేపల్లి శాసన సభ్యులు ఎస్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా చైర్పర్సన్ అరుణమ్మ, APWJF నాయకుల సమక్షంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు, ప్రతినిధులు మాట్లాడుతూ, గ్రామీణ, పట్టణ స్థాయిల్లో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకు రావడంలో చిన్న, మధ్యతరహా పత్రికల పాత్ర ఎనలేనిదని కొనియాడారు.

కార్యక్రమంలో ప్రస్తావించిన ముఖ్య అంశాలు:

జర్నలిస్టుల సంక్షేమం: క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న చిన్న, మధ్యతరహా పత్రికల జర్నలిస్టులకు గుర్తింపు కార్డులు (అక్రిడిటేషన్లు), 3 ఆరోగ్య బీమా, సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా పోరాటం చేయడం. చిన్న పత్రికలకు చేయూత: ప్రభుత్వ ప్రకటనల (యాడ్స్) కేటాయింపులో చిన్న, మధ్యతరహా పత్రికలకు న్యాయమైన వాటా కల్పించి, ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి. ఐక్యత & వృత్తి నైపుణ్యం: జర్నలిస్టులందరినీ ఒకే వేదికపైకి తెచ్చి, వారి హక్కుల సాధనకు ఐక్యంగా కృషి చేయడంతో పాటు వృత్తిపరమైన విలువలను కాపాడడం. ఇళ్ల స్థలాల కేటాయింపు: అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ తక్షణమే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి హుస్సేన్ ఖాన్, జిల్లాకు అధ్యక్షులుగా ఎంపికైన బి సుబ్రహ్మణ్యం, జిల్లా స్థాయి ముఖ్య నాయకులు, సీనియర్ జర్నలిస్టులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని లోగోను ఆవిష్కరించి, సంఘ భవిష్యత్ కార్యాచరణను కార్యాచరణను ప్రకటించారు.

**సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం**

**ఇళ్ల స్థలాల మంజూరుతో పాటు సమస్యల పరిష్కారానికి కృషి: సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**

నెల్లూరులోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన ఏపీ డబ్ల్యూజేఎఫ్ సమావేశంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. ప్రజాస్వామ్యంలో శాసన, న్యాయ, కార్యనిర్వాహక వ్యవస్థలున్నా మీడియా పాత్ర కీలకమైనది. ఫోర్త్ ఎస్టేట్‌గా వాస్తవాలను ప్రజల ముందు ఉంచే బాధ్యత జర్నలిస్టులదే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలన సాగించినా, అధికారులు నిర్ణయాలు తీసుకున్నా ప్రజల్లోకి తీసుకెళ్లే వారధులు జర్నలిస్టులే. సమాచార శాఖ మంత్రిగా వ్యవహరించిన నాకు జర్నలిస్టులతో మొదటి నుంచి ప్రత్యేక అనుబంధం ఉంది. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం విషయంలో ఎప్పుడూ ముందుంటాం. సర్వేపల్లి నియోజకవర్గంలో జర్నలిస్టులకు మండలాల వారీగా ఇళ్ల స్థలాలు అందజేస్తున్నాం. ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం అందజేసే బాధ్యత ప్రభుత్వంపై ఉంది..నేను కూడా ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాను. జిల్లాలోనూ ఇప్పటి వరకు ప్లాట్లు పొందని వారికి న్యాయం చేసేలా కృషి చేస్తాం. జర్నలిస్టుల పిల్లలకు కార్పొరేట్ స్కూళ్లలో 50 శాతం ఫీజు రాయితీ రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది. 16 రాష్ట్రాల్లో జర్నలిస్టులకు పెన్షన్లు ఇస్తున్నారని ఇప్పుడే చెప్పారు.. మన రాష్ట్రంలోనూ అమలు చేయాలని కోరుతున్నారు. జర్నలిస్టులు తమకు ఉన్న తెలివి తేటలతో సొంతంగా వ్యాపారాలు చేసుకుని బాగా రాణించే అవకాశం ఉంది. కానీ వారు జర్నలిజాన్ని వృత్తిగా ఎంచుకుని నిరంతరం సమాజం కోసం పనిచేయడం అభినందనీయం. సమాజంలో



అత్యంత దుర్భర పరిస్థితులు అనుభవిస్తున్న గిరిజనుల అభ్యున్నతి విషయంలో జర్నలిస్టులు కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలి. గిరిజనులతో పాటు దళితులు, బీసీలకు జరుగుతున్న అన్యాయాలు, నష్టాలపైనా దృష్టి సారించాలని కోరుతున్నాను.

# ఇంటింటా నెట్ జీరో... ఆదర్శ గ్రామాలే లక్ష్యం

### - ఇంటి నుంచే పర్యావరణ పరిరక్షణకు శ్రీకారం - అలవరం కోడూరులో నెట్‌జీరో విధానాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు






**మాడుగుల, (రాజధాని వార్తలు):** పర్యావరణ పరిరక్షణను ఇంటింటి ఉద్యమంగా మార్చి...గ్రామాలను పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం నెట్‌జీరో గ్రామాల కార్యక్రమాన్ని అమలు చేస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు. ఇంటి స్థాయి నుంచి కాలనీ, గ్రామ స్థాయి వరకు పర్యావరణహిత విధానాలను అమలు చేస్తూ.. క్రమంగా గ్రామాలను నెట్‌జీరో కమ్యూనిటీలుగా మార్చే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గంలోని అలవరం కోడూరులో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొని నెట్‌జీరో కార్యక్రమాలను పరిశీలించారు. నెట్‌జీరో గ్రామంలో అమలు చేస్తున్న కార్యక్రమాలు, సాధిస్తున్న లక్ష్యాలను జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ముఖ్యమంత్రికి వివరించారు. ఇంటింటా సౌర విద్యుత్ వినియోగం, పరిశుభ్రమైన వంట విధానాలు, తడి వ్యర్థాలతో సేంద్రియ ఎరువు తయారీ, మురుగునీటి నిర్వహణ వంటి చర్యల ద్వారా కార్బన్ ఉద్గారాలను తగ్గించడంతో పాటు గ్రామాలను పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు.

**వంటింటి వ్యర్థాలే సేంద్రియ ఎరువులు**

నెట్‌జీరో కార్యక్రమాలను అమలు చేస్తున్న జె. మహేశ్వరరావు నివాసాన్ని సీఎం చంద్రబాబు సందర్శించారు. మహేశ్వరరావు, ఆయన సతీమణి ఇంట్లో చేపడుతున్న పర్యావరణహిత కార్యక్రమాలను ముఖ్యమంత్రికి వివరించారు. ఇంటి నుంచి వెలువడే తడి వ్యర్థాలను ప్రత్యేక కంపోస్టింగ్ గుంతల్లో వేస్తూ.. అక్కడికక్కడే సేంద్రియ ఎరువుగా మార్చుతున్న విధానాన్ని సీఎంకు చూపించారు. ఇలా ఇంట వండే తడి వ్యర్థాలను ఎరువుగా మార్చడం వల్ల ఎరువుల కొనుగోలు ఖర్చు తగ్గుదలతో పాటు వ్యర్థాల సేకరణ, రవాణా, నిర్వహణకు అయ్యే శ్రమ కూడా తగ్గుతుందని వివరించారు. వ్యర్థాన్ని సమస్యగా కాకుండా వనరుగా మార్చే ఈ విధానం గ్రామాల్లో విస్తరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

**మురుగునీటికి ఇంటి వద్దే పరిష్కారం**

ఇంటి నుంచి వెలువడే మురుగునీటిని రోడ్లపైకి వదలకుండా నిర్దేశిత గుంతల్లోకి మళ్లించే ఇన్‌సిటు వేస్ట్‌వాటర్ మేనేజ్‌మెంట్ విధానాన్ని కూడా సీఎం పరిశీలించారు. దీంతో కాలనీ రోడ్లపై మురుగునీరు నిల్వ ఉండకుండా చూడటంతో పాటు దోమలు, ఈగల వృద్ధిని నియంత్రించవచ్చని లబ్ధిదారు వివరించారు. ఈ విధానం ద్వారా నీటి ద్వారా వ్యాపించే వ్యాధుల ముప్పును తగ్గించడంతో పాటు కుటుంబాలకు, చుట్టుపక్కల ప్రజలకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించవచ్చని తెలిపారు. ఇంధన వినియోగాన్ని తగ్గించేలా ఇంట్లో ఏర్పాటు చేసిన ఇండక్షన్ స్టవ్ పనితీరును కూడా లబ్ధిదారు ముఖ్యమంత్రికి వివరించారు. దీపం పథకం కింద ప్రభుత్వం ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నప్పటికీ..ఇండక్షన్ స్టవ్‌ను ప్రత్యామ్నాయంగా వినియోగిం చడం ద్వారా గ్యాస్‌పై ఆధారపడటాన్ని తగ్గించవచ్చని తెలిపారు. ఇండక్షన్‌తో వంట వేగంగా, పరిశుభ్రంగా ఉండటంతో పాటు గ్యాస్ సిలిండర్ల వినియోగం తగ్గుతుందని వివరించారు. అనంతరం ఇంటిపై ఏర్పాటు చేసిన 3 కిలోవాట్ల సోలార్ రూఫ్ టాప్‌ను సీఎం పరిశీలించారు. సౌర విద్యుత్‌తోనే ఇండక్షన్ స్టవ్‌ను వినియోగించడం ద్వారా అదనపు విద్యుత్ వ్యయాన్ని కూడా తగ్గించుకోవచ్చని లబ్ధిదారులు తెలిపారు. అనంతరం లబ్ధిదారు కుటుంబంతో ముఖ్యమంత్రి చంద్రబాబు సెల్ఫీ దిగారు.

# 'వందేమాతరం'పై కీలక తీర్మానం.. ఆమోదం తెలిపిన బీజేపీ



**ఇంటర్‌నెట్ డెస్క్:** 'వందేమాతరం' గౌరవ ప్రతిష్ఠలను కాపాడటం కోసం ప్రవేశపెట్టిన కీలక తీర్మానానికి భారతీయ జనతా పార్టీ అమోదం తెలిపింది. శనివారం జరిగిన బీజేపీ నూతన జాతీయ పదాధికారుల సమావేశంలో 10 పాయింట్లతో ఈ తీర్మానాన్ని బీజేపీ ఆమోదించింది. కాంగ్రెస్ సీడబ్ల్యూసీ నిర్ణయాన్ని బీజేపీ తీవ్రంగా ఖండించింది. వందేమాతరం గేయంలోని తొలి 2 చరణాలను మాత్రమే పాడాలన్న కాంగ్రెస్ పార్టీ నిర్ణయంపై బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. పూర్తి 6 చరణాలను పాడి, వందేమాతరం గౌరవాన్ని కాపాడుతామని స్పష్టం చేసింది. 2026 పార్లమెంట్ చట్టాన్ని బీజేపీ సమర్థించింది. ఓటు బ్యాంకు రాజకీయాలకు 'వందే మాతరం' బలికాదని తేల్చి చెప్పింది. 'వందేమాతరం' గౌరవ ప్రతిష్ఠలను కాపాడతామని బీజేపీ ప్రతిజ్ఞ చేసింది. దేశవ్యాప్తంగా 'వందేమాతరం' ప్రచార యాత్రకు శ్రీకారం చుట్టింది.

# చిన్నారి పుట్టిన రోజు వేడుక.. దూసుకొచ్చిన బస్సు..ఐదుగురు స్పాట్ డెడ్

**న్యూఢిల్లీ:** రహదారి పక్కన నిర్వహిస్తున్న ఆర్కెస్ట్రాపైకి బస్సు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన బిహార్ పశ్చిమ చంపారన్ జిల్లాలోని బెట్టియా నగర సమీపంలో పరావ్ తోలా బంకట్వాలో జరిగింది. శుక్రవారం అర్ధరాత్రి ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులకు స్థానికులు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ బస్సు ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ నుంచి బెట్టియాకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని వివరించారు. చిన్న పాప జన్మదినం సందర్భంగా ఈ ఆర్కెస్ట్రా కార్యక్రమాన్ని ఆ కుటుంబం నిర్వహించిందని పోలీసులు తెలిపారు.




అయితే ఈ ప్రమాదంలో ఆ పాప తండ్రి కూడా మరణించారని పోలీసులు చెప్పారు. మృతులందరిని గుర్తించామని పేర్కొన్నారు. అతి వేగంతో వెళ్తున్న బస్సు..ఎదురుగా వస్తున్న ట్రక్కును తప్పించే క్రమంలో ఆర్కెస్ట్రా వైపు బస్సు దూసుకెళ్లిందని వివరించారు. ఈ కార్యక్రమం వద్ద ప్రజలు గుంపుగా ఉన్నారని పోలీసులు చెప్పారు.

# ఎమ్మెల్సీ వర్ల రామయ్యకు ఏపీ జర్నలిస్టు ఫోరం ప్రతినిధుల శుభాకాంక్షలు



**విజయవాడ, (రాజధాని వార్తలు):** శాసన మండలి సభ్యుడిగా నియమితులైన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వర్ల రామయ్యను ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు ఫోరం ప్రతినిధులు శనివారం విద్యాదరపురంలోని అయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు ఫోరం గౌరవ అధ్యక్షుడు అన్నవరపు బ్రహ్మయ్య, ప్రధాన కార్యదర్శి యేమినేని వెంకటరమణ, యాత్రలోకం ట్రావెల్ మ్యాగజైన్ సంపాదకుడు తాళ్లూరి అనిల్ కుమార్ తదితరులు వర్ల రామయ్యను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు వర్ల రామయ్యకు శాసన మండలి సభ్యుడిగా బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా అభినందనలు తెలియజేస్తూ, ప్రజా సమస్యలపై ఆయన తన అనుభవంతో సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. వర్ల రామయ్య మాట్లాడుతూ తనకు శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టు ఫోరం ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలు, మీడియా రంగానికి సంబంధించిన అంశాలపై తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు ఫోరం ప్రతినిధులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దివ్య కళ్యాణం

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి నవదుర్గ ఆలయంలో శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దివ్య కళ్యాణ పూజలు శుక్రవారం సాయంత్రం కనుల పండుగ నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారిణి, దేవి పుత్రిక కనక విజయలక్ష్మి ఆధ్వర్యంలో 14వ వార్షిక దివ్య కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు పూజ మల్లికార్జున శర్మ సారథ్యంలో జరిపించిన కళ్యాణ పూజల్లో శ్రీ మల్లే శ్వర స్వామి తరపున సామర్లకోట వాస్తవ్యులు మార్ని వెంకటేశ్వరరావు, వీరకుమారి దంపతులు, దుర్గా మాత తరపున సామర్లకోట వాస్తవ్యులు వంక వీర్రాజు, వెంకటలక్ష్మి దంపతులు పీటలపై కూర్చుని స్వామివారి కళ్యాణ పూజలు జరిపించారు. రాత్రి వరకు జరిగిన దివ్య కళ్యాణ పూజల్లో పాల్గొన్న భక్తులకు ప్రత్యేక ప్రసాదాలను అందజేశారు. ఈ కళ్యాణ పూజల్లో మాజీ



మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి వెంకట అప్పారావు చౌదరి, పెద్దాపురం మాజీ మున్సి పల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, ప్రముఖ న్యాయవాది అనురాధ, మాజీ కౌన్సిలర్ కాపుగంటి పైడి రత్నం, ఆలయ కమిటీ నాయకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆర్టీవి రిపోర్టర్ గుండెపోటుతో మృతి




**సామర్లకోట, (రాజధాని వార్తలు):** పెద్దాపురం నియోజకవర్గ ఆర్ టివి రిపోర్టర్‌గా పని చేస్తున్న సామర్లకోట పట్టణానికి చెందిన సుబ్రహ్మణ్యం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. గురువారం సాయంత్రం పనులన్నీ ముగించుకున్న తర్వాత కుర్చీలో కూర్చుని గుండెపోటు కారణంగా తుది శ్వాస విడిచారు. అప్పటివరకు కుటుంబం అంతటితో ఎంతో సంతోషంగా గడపడంతో పాటు వరలక్ష్మీ వ్రత పూజలకు అవసరమైన పూజ పత్రిని తానే స్వయంగా భార్యకు అందించి కుర్చీలో కూర్చుని సేద దీరుతుండగా గుండెపోటుతో ఆయన మృతి చెందారు. పిలిచినా పలకడం లేదని కుటుంబీకులు అనుమానంతో పరిశీలించగా సుబ్రహ్మణ్యం నిర్జీవంగా ఉన్నట్టు తెలిపారు. దానితో అతనిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే సుబ్రహ్మ ణ్యం మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ నెల 15వ తేదీనే సుబ్రహ్మణ్యం జన్మదిన వేడుకలను తోటి జర్నలిస్టుల సమక్షంలో సంతోషంతో జరుపుకున్నారు. అది జరిగిన ఐదు రోజుల్లోనే ఆయన మృతి చెందడం అందరినీ కలచి వేసింది. సుబ్రహ్మ ణ్యంకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆర్ టి వి జర్నలిస్టుగా పనిచేస్తున్న సుబ్రహ్మణ్యం మృతి పట్ల సామర్లకోటకు చెందిన శ్రీ భీమేశ్వర జర్నలిస్ట్ అసోసియేషన్లు, పెద్దాపురం నియోజక వర్గానికి చెందిన తోటి ఎలక్ట్రానిక్ మీడియా ప్రతిని ధులు తీవ్ర సంతాపాన్ని తెలిపారు.

# హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా అడుగులు : సీఎం రేవంత్



**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** తెలంగాణలో విద్య, పరిశోధన, ఆవిష్కరణలు, స్టార్టప్ రంగాలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధులు కేంబ్రిడ్జ్ యూనివర్సిటీకి చెందిన విద్యావేత్తలు, ప్రతినిధులతో సమావేశమై పలు అంశాలపై విస్తృ తంగా చర్చించారు. ముఖ్యంగా విద్య, పరిశోధన రంగాల్లో పరస్పర సహకారం, అంతర్జాతీయ స్థాయి విద్యా కార్యక్రమాలను హైదరాబాద్‌లో నిర్వహించడం, సంయుక్త పరిశోధనలకు అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై చర్చ జరిగింది. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి విజ్ఞాన, పరిశోధన, ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దాలన్న తెలంగాణ ప్రభుత్వ లక్ష్యాలను ప్రతినిధులు కేంబ్రిడ్జ్ బృందం దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్‌లో విద్యా కార్యక్రమాలు నిర్వహించేందుకు కేంబ్రిడ్జ్ ఆసక్తి చూపినట్లు తెలుస్తోంది. తెలంగాణలో ఉన్న మానవ వనరులు, సాంకేతిక సామర్థ్యాలు, పరిశ్రమలు, స్టార్టప్ పర్యావరణ వ్యవస్థపై కూడా సమావేశంలో వివరించారు. అదేవిధంగా సంయుక్త పరిశోధనా ప్రాజెక్టులు, ఇంక్యుబేషన్ కార్యక్రమాలు, స్టార్టప్‌ల అభివృద్ధి, యువ పారిశ్రామికవేత్తలకు మార్గదర్శకత్వం, అంతర్జాతీయ స్థాయి అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై ఇరుపక్షాలు చర్చించాయి. తెలంగాణ యువతలో ఉన్న ప్రతిభను ప్రపంచ స్థాయి వేదికలకు తీసుకెళ్లేందుకు కేంబ్రిడ్జ్ సహకారం అందించడంపై సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. తెలంగాణలో విద్య, పరిశోధన, ఆవిష్కరణలకు ఉన్న అవకాశాలపై కేంబ్రిడ్జ్ విద్యావేత్తలు సానుకూల అభిప్రాయం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, భాగస్వామ్యాన్ని ఆచరణలోకి తీసుకురావాలని ఇరుపక్షాలు అంగీకరించాయి. ఈ భాగస్వామ్యం ద్వారా హైదరాబాద్‌ను అంతర్జాతీయ విద్యా, పరిశోధన, స్టార్టప్ హబ్‌గా అభివృద్ధి చేయడంతో పాటు తెలంగాణ యువతకు ప్రపంచ స్థాయి అవకాశాలు మరింత అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

## Andhra Pradesh Medium Small Daily Periodicals Journalists Association

Andhra Pradesh Medium Small Daily & Periodicals Journalists Association

Regd. No: 1 / 2026

ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల నుంచి మధ్యతరహా, చిన్న దినపత్రికలు, ఇతర (మాస, పక్ష, వార) పత్రికల ప్రచురణ జరుగుతోంది. దాదాపు 300కు పైగా పత్రికలు క్రమం తప్పకుండా ప్రచురిస్తున్నాయి. కొందరు చిన్న పత్రికల యజమానులే జర్నలిస్టు బాధ్యతలను కూడా నిర్వర్తిస్తున్నారు. ఈ పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల సంఖ్య దాదాపు ఐదు వేల వరకు ఉంటుంది. వారిని సంఘటితం చేసే దిశలో భాగంగా **"ఆంధ్రప్రదేశ్ మధ్యతరహా, చిన్న దినపత్రికలు అండ్ పీరియాడికల్స్ జర్నలిస్ట్ అసోసియేషన్"** రిజిస్టర్ చేయడం జరిగింది. ఈ రంగంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కార నిమిత్తం మీ ముందు ఉంచుతున్నాం.

**మా సమస్యలు :**

1. రాష్ట్రం నుంచి వెలువడుతున్న మధ్యతరహా, చిన్న, ఇతర పత్రికల ప్రయోజనాలను పరిరక్షించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నాం. మధ్య తరహా, చిన్న పత్రికల నిర్వహణకు అవసరమైన సదుపాయాల కల్పన, విస్తరణ, ఇతర సదుపాయాల కల్పనకు వీలుగా రుణ సహాయం అందజేసేందుకు ఈ కార్పొరేషన్ ఉపయోగపడాలి.
2. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రం ఉమ్మడిగా ఉన్న సమయంలో ఇచ్చిన హామీ మేరకు మధ్యతరహా, చిన్న, ఇతర పత్రికలకు ప్రభుత్వం ఇచ్చే ప్రకటనలలో 30% వాటా ఉండేట్లుగా తప్పనిసరిగా చూడాలని కోరుతున్నాం.
3. చిన్న పత్రికల ప్రచురణ రెగ్యులారిటీకి సంబంధించి ప్రస్తుతం అనుసరిస్తున్న విధానానికి బదులుగా జాతీయస్థాయిలో డిఏవిపి అనుసరిస్తున్న విధానాన్ని పాటించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఎటువంటి అవకతవకలకు, విమర్శలకు తావివ్వని పద్ధతి సర్వదా శ్రేయస్కరం. పరిశీలించగలరు.
4. పత్రికల ఎం పానల్మెంట్ యేళ్ల తరబడి సాగుతున్నది. అనేక విమర్శలకు ఆస్కారం కలిగిస్తున్నది. జాతీయస్థాయిలో యేడాదికి రెండుసార్లు ఎంపానల్ చేస్తున్న రీతిలోనే రాష్ట్రంలో తప్పనిసరిగా అమలయ్యే పద్ధతిని అనుసరించాలని కోరుతున్నాం. ఇతర పత్రికలకు కూడా ఎంప్యానల్‌మెంట్ పద్ధతిని పాటించాలని అభ్యర్థిస్తున్నాం.
5. ముఖ్యమైన సంఘటనలు, ప్రముఖ వ్యక్తుల రాక సందర్భంగా వార్తల కవరేజీకి సంబంధించి మధ్యతరహా చిన్న పత్రికలకు తప్పనిసరిగా తగు ప్రతినిధ్యం కల్పించాలని కోరుతున్నాం.
6. మధ్యతరహా, చిన్న, ఇతర పత్రికలలో పనిచేసిన సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతున్నాం.
7. పత్రికలలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా సదుపాయం కల్పించాలని కోరుతున్నాం.
8. మీడియాలో వస్తున్న మార్పులను చిన్న పత్రికలలో పనిచేస్తున్న జర్నలిస్టులు అందిపుచ్చుకునేందుకు వీలుగా తగిన శిక్షణ జరిపే ఏర్పాట్లు తప్పనిసరిగా చూడాలని కోరుతున్నాం.
9. జర్నలిస్టుల పునశ్చరణ తరగతుల నిర్వహణకు ఏర్పాటు చేసిన సి ఆర్ మీడియా అకాడమీ గవర్నింగ్ కౌన్సిల్లో "ఆంధ్రప్రదేశ్ మధ్యతరహా, చిన్న పత్రికలు అండ్ పీరియాడికల్స్ జర్నలిస్టు అసోసియేషన్కు ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతున్నాం.

మా సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం యోచన చేయాలని అందుకు తగిన విధంగా అధికారులతో ఒక సమావేశం తక్షణమే ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

అభివందనాలతో.....

(కలిమిశ్రీ), కార్యదర్శి

(పి.హుస్సేన్ ఖాన్), అధ్యక్షులు

# 40-15/1-30, SVBS Kamala, B-1, First floor, Brundavan Colony, Labbipet, Vijayawada-520010
email : apmsdpja@gmail.com Mobile : 98663 99883, 94406 62699, 92464 15150

# "పంట వేసిన ప్రతి రైతుకు ఈ క్రాప్ బుకింగ్ చేయాలి



**గుంటూరు, (రాజధాని వార్తలు):** వ్యవసాయ శాఖ గుంటూరు సబ్ డివిజన్‌లోని ఏడు మండలాల రైతు సేవా కేంద్ర సిబ్బందికి కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ మరియు e-Crop, Land Parcel బుకింగ్ పై సమీక్ష సమావేశం ఏడి ఏ మోహన రావు అధ్యక్షతన గుంటూరులోని కృషి భవనంలో జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి ముళ్లపూడి పద్మావతి గారు పాల్గొని మాట్లాడుతూ, పంట సాగు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా e-Crop Booking నమోదు చేయించుకోవాలని సూచించారు. పంటల బీమా చేసుకున్న రైతులు కూడా తమ పంట వివరాలను e-Cropలో తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని తెలిపారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పత్తి పంట బెట్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నందున, 2% యూరియా ద్రావణం లేదా 1% పొటాషియం నైట్రేట్ లేదా 19-19-19 నీటిలో కరిగే ఎరువును పిచికారీ చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ సిఫారసుల మేరకు వీటిని వినియోగించడం ద్వారా పంటకు అవసరమైన పోషకాలను అందించి, బెట్ట పరిస్థితుల ప్రభావాన్ని కొంతవరకు తగ్గించుకోవచ్చని తెలిపారు. అలాగే ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా బెట్ట పరిస్థితులను తట్టుకోగల పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు, గుంటూరు ఎం.మోహన్ రావు మాట్లాడుతూ, ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అధిక నీటి అవసరం ఉన్న పంటలకు బదులుగా తక్కువ నీటి అవసరం కలిగిన ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.మరియు మిల్లెట్స్ పంటలను సాగు చేసుకోవాలని తెలిపారు. అలాగే ప్రస్తుత వాతావరణ పరిస్థితులను తట్టుకునే విధంగా ధ్రువ అమృతం ద్రావణాన్ని 18 రోజులకు ఒకసారి పిచికారీ చేయడం ద్వారా బెట్ట పరిస్థితుల్లో పంటల తట్టుకునే సామర్థ్యాన్ని మెరుగుపరచవచ్చని వివరించారు. PM-KISANలో Inactive Statusలో ఉన్న రైతులు కూడా తప్పనిసరిగా Farmer ID నమోదు చేయించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు e-Crop Booking, కౌలు రైతు కార్డు, Farmer ID తదితర ప్రక్రియలను సకాలంలో పూర్తి చేసుకుని, ప్రభుత్వ పథకాలు మరియు వివిధ సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు సబ్ డివిజన్ పరిధిలోని ఏడు మండలాల మండల వ్యవసాయ అధికారులు, RSK స్టాఫ్ గ్రామ వ్యవసాయ సహాయకులు, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, కార్యాలయ సిబ్బంది మరియు ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్.. భారీగా బంగారం స్వాధీనం

**తిరువూరు, (రాజధాని వార్తలు):** తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని వరుస చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగ చింతల గోపాలరావును అరెస్ట్ చేసినట్లు తిరువూరు రూరల్ డీసీపీ బి. లక్ష్మీ నారాయణ వెల్లడించారు. అతడి వద్ద నుంచి రూ.30 లక్షల విలువైన బంగారు ఆభరణాలతోపాటు రూ.2 వేల నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. శనివారం తిరువూరు సర్కిల్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. పుట్రేల సమీపంలో స్కూటిపై వెళ్తున్న నిందితుడు గోపాలరావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారని చెప్పారు. సీసీ కెమెరాల ఆధారంగా అతడిని అరెస్ట్ చేశామన్నారు. తమ విచారణలో ఈ చోరీలకు పాల్పడినట్లు అంగీకరించారని పేర్కొన్నారు. ఏ కొండూరు, విస్సన్నపేట, తిరువూరు మండలాల్లో తాళాలు వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకొని అతడు వరుస చోరీలకు పాల్పడుతున్నాడని వివరించారు. తెలంగాణలోని సూర్యాపేట జిల్లా కోదాడ అతడి స్వస్థలమని డీసీపీ చెప్పారు. ఆగస్టు 10వ తేదీన ఏ.కొండూరు మండలం చీమలపాడు, విస్సన్నపేట మండలం కలగర, తిరువూరు మండలం మల్లేల గ్రామాల్లో వరుస చోరీలు జరిగాయి.



ఆయా ఇళ్ల తాళాలను పగులగొట్టి బంగారు నగలు, వెండి వస్తువులతోపాటు నగదు దొంగలించినట్లు ఫిర్యాదు అందిందన్నారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారని తెలిపారు. దీంతో నిందితుడి కోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారని చెప్పారు. సీసీ కెమెరాల ఫుటేజీతోపాటు ఇతర సాంకేతిక ఆధారాలతో నిందితుడి కదలికలపై నిఘా పెట్టామన్నారు. అలా అతడిని శనివారం అరెస్ట్ చేసినట్లు డీసీపీ లక్ష్మీనారాయణ వెల్లడించారు.

# ద్విచక్ర వాహనాల దొంగల ముఠా అరెస్ట్

## - 18 ద్విచక్ర వాహనాలు 1 ఆటో స్వాధీనం







**తిరుపతి, (రాజధాని వార్తలు):** తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఐపీఎస్, ఆదేశాల మేరకు జిల్లాలో ద్విచక్ర వాహనాల చోరీలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా, సమర్థవంతమైన దర్యాప్తు చేపట్టి చంద్రగిరి పోలీసులు కీలక పురోగతి సాధించారు. ఈ సంద ర్భంగా జిల్లా పోలీసు కార్యాలయం తిరుపతిలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఐపీఎస్, కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. చంద్రగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ద్విచక్ర వాహనాల చోరీ కేసుల దర్యాప్తులో భాగంగా ఆరుగురు నిందితులను, నారావారిపల్లి–భీమవరం రోడ్డులోని శేషాపురం శివాలయం సమీపంలో నింది తులను అరెస్ట్ చేశారు.

నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు శ్రీనివాసమంగాపురం గ్రామ సమీపంలోని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాం తంలో దాచిపెట్టిన ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో భాగంగా చంద్రగిరిలో 7 కేసులు, ఎస్వీయూ క్యాంపస్ 3 కేసులు, తిరుపతి రూరల్ 2 కేసులు, తిరుచానూరు 1 కేసు, శ్రీకాళహస్తి– వన్ టౌన్ 2 కేసులు, నెల్లూరు రూరల్ 2 కేసులు, వేదాయపాళెం 1 కేసు, మనుబోలు 1 కేసు, తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలో చోరీకి గురైన మొత్తం 18 ద్విచక్ర వాహనాలు మరియు 1 ఆటో స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాల మొత్తం విలువ సుమారు రూ.20 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఈ కేసును ఛేదించ డంలో చంద్రగిరి డి.ఎస్.ప్రసాద్,సీఐ. సురేష్ కుమార్, ఎస్ఐ రవి ప్రకాష్ రెడ్డి, ఎస్ఐ అరుణాచలంతో పాటు హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు సమన్వయంతో పనిచేసి కీలకంగా వ్యవహరిం చారు. వారి సమర్థవంతమైన దర్యాప్తు, కృషిని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్, ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడే వ్యక్తులు, ముఠాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలు తమ వాహనాలను భద్రంగా ఉంచుకోవడంతో పాటు, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# భక్తుల భద్రత కోసం రంగంలోకి రోబో డాగ్

## - ప్రయోగాత్మకంగా నాలుగు కాళ్ల రోబో డాగ్ వినియోగం

**తిరుపతి, (రాజధాని వార్తలు):** తిరుమల శ్రీవారి దర్శనార్థం కాలినడకన వచ్చే భక్తుల భద్రతపై టీటీడీ మరింత దృష్టి సారించింది. అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల కదలికలను ఎప్పటికప్పుడు పసిగట్టేందుకు సరికొత్త సాంకేతికతను వినియోగిస్తోంది. ఇందులో భాగంగా అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పనిచేసే నాలుగు కాళ్ల రోబో డాగ్‌ను ప్రయోగాత్మకంగా రంగంలోకి దించారు మనుషులు వెళ్లడానికి ఇబ్బందిగా ఉండే కొండకోనల్లో ఈ రోబో సునాయాసంగా తిరుగుతుంది.చెన్నైకి చెందిన ఓ స్టార్టప్ కంపెనీ ఈ రోబో డాగ్‌ను ప్రత్యేకంగా రూపొందించింది. తిరుమలలోని పద్మావతి అతిథి గృహం వద్ద ఈ ఆధునిక రోబో పనితీరును టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి,ఇతర అధికారులు పరిశీలించారు. రోబో పనితీరు అద్భుతంగా ఉందని వారు కితాబిచ్చారు. అలిపిరి–తిరుమల నడక మార్గానికి అనుకుని ఉన్న అటవీ ప్రాంతాల్లో చిరుతలు ఇతర క్రూర జంతువుల సంచారం ఎక్కువగా ఉంటుంది. ఈ రోబో డాగ్ కారు చీకటిలో దట్టమైన పొగమంచులాంటి ప్రతికూల పరిస్థితుల్లో సైతం వన్యప్రాణుల కదలికలను కచ్చితంగా గుర్తిస్తుంది. మెట్లు, రా ళ్లు, గుట్టలు ఉన్న దారుల్లో ఎలాంటి ఆటంకం లేకుండా చాలా సులభంగా పయనించగలదు. భక్తులు రాకపోకలు సాగించే ప్రాంతం వైపు జంతువులు వస్తే, ఈ రోబో వెంటనే యాక్టివ్ అవుతుంది. కంట్రోల్ రూమ్‌తో పాటు



పెట్రోలింగ్ సిబ్బందికి జియో ట్యాగ్‌తో కూడిన అలర్ట్ పంపుతుంది. లైవ్ వీడియో, థర్మల్ ఫీడ్ ద్వారా అధికారులను అప్రమత్తం చేస్తుంది. ఇందులో ఉన్న సౌండ్, లైట్ యూనిట్లను ఉపయోగించి, జంతువులను తాకకుండానే తిరిగి అడవిలోకి మళ్లించేలా దీన్ని డిజైన్ చేశారు. ఈ ఆధునిక రోబో డాగ్ విలువ ఒక్కొక్కటి సుమారు రూ.20 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు ఉంటుందని అదనపు ఈవో వెంకయ్య చౌదరి తెలిపారు. ప్రస్తుతం ఒక రోబోను 20 రోజుల పాటు ప్రయోగాత్మకంగా పరీక్షిస్తున్నామని చెప్పారు. ఈ ప్రయోగం విజయవంతమైతే, వచ్చే నెలలో జరగనున్న శ్రీవారి బ్రహ్మోత్స వాల సమయంలో అటవీ ప్రాంతంలో భక్తుల భద్రత కోసం దీన్ని పూర్తిస్థాయిలో వినియోగించబోతున్నట్లు ఆయన వెల్లడించారు.

# మంత్రి నారా లోకేష్ పర్యటన విజయవంతం చేయండి : మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపు

**విజయనగరం, (రాజధాని వార్తలు):** రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ శాఖల మంత్రి, యువ నాయకులు నారా లోకేష్ పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంత్రి నారా లోకేష్ శనివారం మధ్యాహ్నం విజయనగరం చేరుకుని, విజయనగరం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం 1.30 గంటల నుంచి 3.30 గంటల వరకు నిర్వహించే హెచ్ఆర్డీ క్లస్టర్ సమావేశంలో పాల్గొంటారన్నారు. అనంతరం సాయంత్రం 4 గంటల నుంచి 6.30 గంటల వరకు విజయనగరం మండలం చెల్లూరు గ్రామంలో పార్టీ క్యాడర్‌తో సమావేశంలో పాల్గొంటారని ఈ



కార్యక్రమాలను జిల్లా ప్రజలు విజయవంతం చేయాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కోరారు.

# పోలీసుల మజాకా

## - వరుస గొలుసు దొంగతనాల కేసులను విజయవంతంగా ఛేదించిన పోలీసులు





**రేణిగుంట, (రాజధాని వార్తలు):** ఏర్పేడు మండలం కోటా ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద తనిఖీలు నిర్వహించి ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు. నిందితుల వివరాల్లోకెళ్తే యానాది విక్టర్ విజయ్ రాజ్ (22), యానాది డేవిడ్ కుమార్ (వయస్సు 19), ఇద్దరూ కుమ్మరమిట్ట గ్రామం, మూడుగులపాలెం పంచా యతీ, ఏర్పేడు మండలానికి చెందినవారుగా పోలీసులు గుర్తించారు. పోలీసుల కథనం ప్రకారం నిందితుల వద్ద నుంచి మొత్తం 67 గ్రాముల బంగారు ఆభరణాలు మరియు నేరానికి ఉపయోగించిన కేటీఎం డ్యూక్ 250 మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారని, నిందితుల వద్ద నుండి పోలీసులు రికవరీ చేసిన మొత్తం సొత్తు విలువ సుమారు రూ. 10,21,000/- (బంగారు ఆభరణాలు విలువ రూ. 8,71,000/- మరియు బైక్ విలువ రూ. 1,50,000) గా అంచనా వేశారు.

నిందితుల నేర ప్రవృత్తిని గమనిస్తే మద్యపానం మరియు జల్సాలకు అలవాటు పడి, వాటికి అవసరమైన డబ్బు కోసం మహిళలనే లక్ష్యంగా చేసుకుని గొలుసు దొంగతనాలకు పాల్పడినట్లు దర్యాప్తులో పోలీసులు వెల్లడించారు. నిందితుల నేపథ్యం గమనించినట్లయితే మొదటి నిందితుడు తిరుపతిలోని ఆటోనగర్ రంగనాథ్ ఐటిఐ కళాశా లలో ఎలక్ట్రికల్ చదివినట్లు విచారణలో పోలీసులు గుర్తించారు. జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఏఎస్పీ కె.శ్రీనివాసులు పర్యవేక్షణలో, రేణిగుంట ఎస్డీపీవో వై.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందం ఏర్పాటు చేశామని తెలిపారు. నిందితులను పట్టు కోవడంలో ఏర్పేడు సీఐ బి.శ్రీకాంత్ రెడ్డి, ఎస్సైలు ఎన్. శ్రీకాంత్ రెడ్డి, టి.ఇమామ్ హుస్సేన్ బాబా, ఏఎస్ఐ ధర్మ సింగ్ మరియు పీసీలు అరుణ్, మునేంద్రబాబు, నమో రంగ ప్రత్యేక బృంద అధికారులుగా వ్యవహరించారని తెలిపారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో వైభవంగా వరలక్ష్మీ వ్రతం





**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానంలో వరలక్ష్మీ వ్రతంను వేద పండితులచే అంగరంగ వైభవంగా దేవస్థానం నిర్వహించారు.

అమ్మవారి సేవలో భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి, దేవస్థాన చైర్మన్ కే.సాయి ప్రసాద్, కార్యనిర్వహణాధికారి బికె వెంకటేశులు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, ధర్మకర్తల మండలి సభ్యులు గుర్రప్ప శెట్టి, కోలా వైశాలి, లక్ష్మమ్మ ప్టెత్యేక ఆహ్వానితులు శైలజ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారికైనా శిక్ష తప్పదు





**రేణిగుంట, (రాజధాని వార్తలు):** రేణిగుంట పట్టణంలో జరిగిన గంగమ్మ జాతరలో గొడవ పడిన వేణుగోపాలపురంకి జ్యోతి నగర్‌కి చెందినా 1) పల్లం మదన్, 2) మేకల అశోక్, 3) కె.కార్తీక్ ఏ కె.హస్వంత్ ముని కుమార్, 4) కె.వంశీ, 5) సి.బాలకృష్ణ, 6) ఎన్.విమల్ వారు మరియు జ్యోతి నగర్‌కి చెందినా 1) ఆర్.చంద్రశేఖర్ ఏ చందు, 2) ఏ.జస్వంత్, 3)ఆర్.భానుప్రకాష్, 4 ) ఏ.హేమ కుమార్, 5) ఎ.దిలీప్, అను వారు గొడవలు పడి ఒకరికి ఒకరు పై ఒకరు పిర్యాదు చేసుకోవడం అయిందని, అంతట రేణిగుంట పోలీసులు ఇరువుపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కి పంపడం అయినదని పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా శాంతి, ప్రజా భద్రతకు భంగం కలిగించే విధంగా వ్యక్తిగత గొడ వలు, కొట్లాటలు, దాడులు, బెదిరింపులకు పాల్పడే వారిపై రేణిగుంట పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటామని, చిన్నచిన్న వ్యక్తిగత వివాదాలను పెద్దవిగా చేసుకుని బహిరంగ ప్రదేశాల్లో పరస్పరం కొట్లాడుకోవడం, ఇతరులను రెచ్చగొట్టడం, అసభ్య పదజాలంతో దూషించడం, బెదిరింపులకు పాల్పడటం వంటి చర్యల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగడంతో పాటు శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉందని, ఇలాంటి చర్యలకు పాల్పడే వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని పోలీసులు హెచ్చరిస్తున్నారు. వివాదాలు ఉన్న పక్షంలో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా పోలీసులను ఆశ్రయించి సమస్యను చట్టపరంగా పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ఎవరైనా కొట్లాటలకు పాల్పడినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడినా, వారి మీద చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి, అవసరమైన కఠిన చర్యలు తీసుకుంటామని రేణిగుంట పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ హెచ్చరించారు. ప్రజలు కూడా ఇటువంటి ఘటనలు జరిగినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించి శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు.

# గుడ్ మార్నింగ్ కార్యక్రమంపై మండిపడ్డ కూటమి నాయకులు



**పెళ్లకూరు, (రాజధాని వార్తలు):** వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి గుడ్ మార్నింగ్ కార్యక్రమం భాగంగా గ్రామాల్లో తిరిగి అలజడి వాతావరణం సృష్టిస్తున్నారని మండలంలోని పునబాక గ్రామంలో ఉన్న యుగంధర్ హోటల్‌నందు ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో పునబాక కూటమి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ పునబాక గ్రామంలో గుడ్ మార్నింగ్ పేరుతో రాజకీయ రచ్చ సృష్టిస్తు గ్రామాల్లో శాంతికి భంగం కలిగించేలా జనాలను రెచ్చగొట్టి గొడవలు సృష్టించే ప్రయత్నాలు చేయవద్దని హెచ్చరించారు. గుడ్ మార్నింగ్ పేరుతో ఉదయాన్నే జనాలను రోడ్లపైకి తెచ్చి ఉద్రిక్తతలు సృష్టించడం సరికాదని అన్నారు. ప్రజల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ధి పొందాలనే కుట్రలో భాగంగానే ఈ కార్యక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. గతంలో జరిగిన దాడులు, అల్లర్లు ఇప్పటికీ గ్రామ ప్రజల మనసుల్లో ఉన్నాయని గుర్తు చేశారు. ఆ భయంకర వాతావరణాన్ని మళ్లీ తీసుకు రావాలని చూడడం సరైనది కాదని తెలిపారు. కొందరు నాయకులు కావాలనే గ్రామాల్లో గొడవలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ప్రజలు ఇప్పుడు చాలా తెలివైనవారని, ఎవరు నిజంగా అభివృద్ధి చేస్తున్నారో, ఎవరు రచ్చ చేస్తున్నారో గమనిస్తున్నారని అన్నారు. గుడ్ మార్నింగ్ ముసుగులో జరిగే రాజకీయాలను ప్రజలు తిప్పికొడతారని ధీమా వ్యక్తం చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే పోలీసులు, చట్టం సహించవని హెచ్చరించారు. దాడులు, బెదిరింపులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గ్రామాల్లో సామరస్యం, ఐక్యత అవసరమని, అందుకు అందరూ కలిసి పనిచేయాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు.

# సంపాదకీయం

## ఆధునిక భారతానికి అతనే సర్కార్ !!

'భారతీయ చరిత్రకారులమైన మేము, ఏ ఇతర అజెండాను అనుసరించకుండా సొంత అజెండా ప్రకారమే రాయాలనుకున్న చరిత్రలనే రాశాము. అయితే ఇది గతించిన విషయం. ఆ మేధా స్వేచ్ఛ ఇప్పుడు లభించడం లేదు. అది వేగంగా కనుమరుగవుతున్నట్లు కనిపిస్తోంది'- దశాబ్దాల తన మేధా కృషిని సింహావలోకనం చేసుకుంటూ ఆధునిక భారతదేశ చరిత్రకారుడు సుమిత్ సర్కార్ విచారగ్రస్తంగా చేసిన వ్యాఖ్యలవి. ప్రతిభావంతమైన, సూత్రబద్ధమైన భారతీయ మార్క్సిస్ట్ చరిత్రకారులలో అగ్రగణ్యుడిగా సుదీర్ఘమైన, మేధో సంపద్వంతమైన జీవితాన్ని గడిపిన సుమిత్ సర్కార్ ఇతరులు రుద్దిన మూడు చారిత్రక అజెండాలను ఎదుర్కోవలసివచ్చింది. మొదటిది- గతాన్ని ఆర్థిక నియతి దృక్కోణంలో అధ్యయనం చేసే పిడివాద మార్క్సిజం; రెండోది- పోస్ట్ మోడర్నిజం, పోస్ట్ కలోనియలిజంల అంతస్సంబంధ ధోరణి. మానవ సామాజిక ప్రవర్తన అధ్యయనంలో అత్యంత ప్రభావశీలమైన ఈ మేధో ధోరణి అమెరికాలో స్థిరపడిన లేదా ఆ దేశంలో ఉన్నత విద్యాభ్యాసం చేసిన భారతీయులను మరీ ముఖ్యంగా బెంగాలీ విద్యాధికులను విశేషంగా ఆకర్షించింది. మూడోది- సంఘ్ పరివార్ మతపరమైన మెజారిటేరియనిజం. పోస్ట్ మోడర్నిజం, పోస్ట్ కలోనియలిజం ఆలోచనా స్రవంతుల ప్రభావ పరిధిలోనే ఉండిపోయేందుకు సుమిత్ సర్కార్ నిరాకరించారు. ఈ రెండు అత్యాధునిక చింతనాధోరణులను తిరస్కరించడంలో సబాల్టన్ స్టడీస్ స్కూల్‌లోని తన సహచరుల కంటే చాలా కచ్చితమైన, స్పష్టమైన వైఖరిని ఆయన తీసుకున్నారు. వ్యక్తి జీవితంలోను, సమాజ గమనంలోను ఆర్థిక శక్తులు నిర్వహించే పాత్రకు పోస్ట్ మోడర్నిజం, పోస్ట్ కలోనియలిజం తక్కువ ప్రాధాన్యమివ్వడాన్ని సుమిత్ సర్కార్ ఆమోదించలేకపోయారు. సంఘ్ పరివార్ హిందుత్వ భావజాలాన్ని ఆయన నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. గతించిన యుగాల చరిత్రపై సంఘ్ తప్పుడు అవగాహనలు, వర్తమానంలో ప్రజాస్వామ్యానికి, బహుళత్వవాదానికి వాటి వల్ల ఎదురవుతున్న విషమ పర్యవసానాల కారణంగానే సంఘ్ పరివార్ ఔదలదాల్చిన మతపరమైన మెజారిటేరియనిజంను సుమిత్ సర్కార్ అమితంగా గర్హించారు. మార్క్సిజంతో సుమిత్ సర్కార్ సంబంధం మరింత సంక్లిష్టమైనది. మార్క్సిస్టు చింతనలోని ఆర్థిక నిర్ణయవాదంతో ఆయన పూర్తిగా ఏకీభవించలేదు. భారతదేశంలో సామాజిక అసమానతలకు కులం, జెండర్ మూల స్తంభాలని, వర్గానికి ఉన్న ప్రాధాన్యమే ఆ రెండిటికీ ఉన్నదని ఆయన గుర్తించారు. సుమిత్ సర్కార్ తన సహచర చరిత్రకారులను దృష్టిలో ఉంచుకుని రాసిన పరిశోధనా పత్రాలలో గానీ, సామాన్య పాఠకులను దృష్టిలో ఉంచుకుని రాసిన వ్యాసాలలో గానీ మార్క్సిస్టు సిద్ధాంత పరిభాష ఉండదు. నాకు తెలిసినంతవరకు ఆయన ఏ కమ్యూనిస్టు పార్టీలోనూ ఎప్పుడూ సభ్యుడిగా లేరు. సుమిత్ సర్కార్ మొదటి పుస్తకం 'ది స్వదేశీ మూవ్‌మెంట్ ఇన్ బెంగాల్ (1903-1908) 1973లో ప్రచురితమయింది. బెంగాల్ విభజనకు ప్రతిస్పందనగా ప్రజ్వరిల్లిన ఈ స్వదేశీ ఉద్యమం యావద్భారతావనిలో రగిల్చిన అపూర్వ సామాజిక, రాజకీయ చైతన్యాన్ని ప్రతిభావంతంగా వివరించడంతో పాటు ఆ ఉద్యమ వైఫల్యాలను కూడా ఆయన నిశితంగా విశ్లేషించారు. 1997లో ప్రచురితమైన సుమిత్ సర్కార్ మరో పుస్తకం 'రైటింగ్ సోషల్ హిస్టరీ'లో బెంగాలీలకు ఆరాధ్యులు అయిన రామకృష్ణ పరమహంస, ఈశ్వరచంద్ర విద్యాసాగర్‌పై వ్యాసాలతో పాటు రాజకీయ భావజాలాల్లో కులం నిర్వహిస్తున్న పాత్ర, తాను అభిమానించే, లేదంటే ఆమోదించలేని చరిత్ర రచనా సంప్రదాయాలపై నిశిత విమర్శలతో కూడిన వ్యాసాలున్నాయి. ప్రస్తావిత రెండు పుస్తకాలూ మళ్లీ మళ్లీ చదవవలసిన పుస్తకాలే, సందేహం లేదు. అయితే సుమిత్ సర్కార్ రచనలలో అత్యంత ప్రసిద్ధమైనది 'మోడరన్ ఇండియా: 1885-1947.' మన స్వాతంత్ర్యోద్యమంపై సమగ్రమైన, ప్రామాణికమైన రచన అది. వలసపాలన చివరి దశాబ్దాల్లో ఘటనలు, పరిణామాలు, సామూహిక జాతీయవాదం ఆవిర్భావాన్ని సుమిత్ సర్కార్ అనితరసాధ్యంగా వివరించారు. 'మోడరన్ ఇండియా' రాయడంలో తన రెండు ఉద్దేశ్యాలను ఆ పుస్తకం ముందుమాటలో ఆయన ఇలా పేర్కొన్నారు: 'మొదటిది-- రాజకీయ, సామాజిక, ఆర్థిక చరిత్రలోని ప్రత్యేక సమస్యలపై ఇటీవలి కాలంలో వెలువడిన అనేక పరిశోధనా గ్రంథాలను, ఇంకా వెలికితీసిన అపార సమాచారాన్ని ఒక చోట చేర్చడం; రెండవది- నాయకుల కార్యకలాపాలు, ఆదర్శాలు లేదా వర్గ పోరాట వ్యూహాలకే జాతీయవాద చరిత్ర రచన ఇస్తున్న ప్రాధాన్యానికి ప్రత్యామ్నాయంగా.. కింది స్థాయి నుంచి (అంటే సామాన్య ప్రజల కోణం నుంచి) చరిత్రను రచించే అవకాశాలను పరిశీలించడం'. ఈ రెండు ఉద్దేశ్యాలు సంపూర్ణంగా నెరవేరాయి. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న ఉపఖండంలోని అన్ని ప్రాంతాలకు ఆయన సమప్రాధాన్యమిచ్చారు. మరీ ముఖ్యమైన విషయమేమిటంటే భారత జాతీయ కాంగ్రెస్ నిర్వహించిన పోరాటాలు ఉద్యమాలకే కాకుండా, పరాయి పాలకులపై ఆదివాసీల, రైతుల తిరుగుబాట్లకు కూడా సమంజసమైన ప్రాధాన్యాన్ని సుమిత్ సర్కార్ ఇచ్చారు. హిందూ-ముస్లింల మధ్య విభేదాలు ఊపిరిపోసుకున్న తీరుతెన్నులు, దేశ విభజన విషాద ఘటనలను ఆయన గొప్ప నైపుణ్యంతో, కచ్చితత్వంతో వివరించారు. ఈ విశిష్టతల కారణంగానే, ప్రచురితమైన 43 సంవత్సరాల అనంతరం కూడా సుమిత్ సర్కార్ విరచితమైన 'మోడరన్ ఇండియా' భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రపై అత్యుత్తమ ఏక సంపుటి పుస్తకంగా వెలుగొందుతోంది.

# నవదుర్గాలయంలో వైభవంగా వ్రత పూజలు

## - ఆలయాలకు పోటెత్తిన మహిళా భక్తులు - భారీగా విందు భోజనాలు







**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట పట్టణంలోని బడేలమ్మ చెరువు వద్ద గల శ్రీ నవదుర్గ సమేత దుర్గ మల్లేశ్వర స్వామి ఆలయం ముత్తయిదువులతో కిటకిటలాడింది. పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో ఎక్కడ జరగని రీతిలో ఈ ఆలయంలో ప్రతి ఏడాది శ్రావణ శుక్రవారం పూజ లైన వరలక్ష్మి వ్రత పూజలు ఆలయ కార్యనిర్వహణ అధికారిణి, దేవి పుత్రిక కనక విజయలక్ష్మి ఆధ్వర్యంలో అతి వైభవంగా నిర్వహించడం పరిపాటి. దానిలో భాగంగానే ఈ ఆడది వరలక్ష్మీ వ్రత పూజలను వేలాదిమంది ముత్తైదువులు, మహిళ భక్తుల సమక్షంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం తెల్లవారుజాము నుంచి ఆలయంలోని దుర్గాదేవికి, నవదుర్గలకు పంచామృత అభిషేకాలు శాస్త్రోక్తంగా నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. అలాగే ఆలయానికి భారీగా తరలివచ్చిన ముత్తైదువులకు అమ్మ కనక విజయలక్ష్మి ఘనంగా స్వాగతం పలికారు. కొబ్బరికాయ కొట్టి, హారతిలిచ్చి ముత్తైదువులను ఆహ్వానించారు. అనంతరం ఆలయంలో అష్టలక్ష్ములుగా ఎంపిక చేసిన ఎనిమిది మంది ముత్తైదువులను సిద్ధం చేసి వారికి మంగళ స్నానాలు ఆచరింపజేసి, అలంకరించి, వారితో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ఆకట్టుకున్న విందు భోజనాలు :**

వరలక్ష్మీ వ్రత పూజల సందర్భంగా ఆలయానికి తరలి వచ్చిన భక్తులకు ఏర్పాటు చేసిన విందు భోజనాలు భక్తులను ఆకట్టుకున్నాయి. పలు రకాల పిండి వంటలతో పాటు ఆహార పదార్థాలను ప్రత్యేక రీతిలో సిద్ధం చేసి 2026 మంది ముత్తైదువులు, మహిళా భక్తులకు వడ్డించగా వారు ఆనందంతో విందు భోజన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

అలాగే వ్రత పూజల్లో భాగంగా ఆలయంలో కోలాటం, సామూహిక కుంకుమ పూజలు, నవదుర్గల పూజలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

**316 మందికి అమ్మవారి చీరలు :**

ఉత్సవాల్లో భాగంగా మధ్యాహ్నం ఆలయంలో 316 మంది ముత్తైదువులకు డ్రా పద్ధతిలో అమ్మ వారి చీరలను అందించే కార్యక్రమం కనక విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పూజలన్నీ ఆలయ అర్చకులు ఆళ్లక్కి లక్ష్మణ శాస్త్రి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. అలాగే పంచారామ క్షేత్రం శ్రీ కుమార రామ భీమేశ్వరాలయంలో బాలా త్రిపుర సుందరి ఆలయంలో ఆలయ అధికారి బళ్ళ నీలకంఠం, ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలోనూ, పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి ఆలయంలో ఆలయ అధికారిణి కె విజయలక్ష్మి ఆధ్వర్యంలో, కాండ్రకోట నూకాలమ్మ ఆలయంలోనూ వరలక్ష్మి వ్రత పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ పూజల్లో పలువురు ప్రముఖులు, భారీగా భక్తులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ కాశీ వారాహి మాత ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు






**కరప, (రాజధాని వార్తలు):** కరప మండలం కొరుపల్లి పరిధిలో కాకినాడ-రామచంద్రపురం ప్రధాన రహదారిపై కొలువై ఉన్న శ్రీ కాశీ వారాహి మాత ఆలయంలో శుక్రవారం శ్రావణమాసం రెండో శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు, అనంతరం అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయ ధర్మకర్త చక్కాల దొరబాబు మాట్లాడుతూ శ్రావణమాసం రెండో శుక్రవారం సందర్భంగా ఆలయంలో సామూ హికంగా వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించినట్లు తెలిపారు. శ్రీ కాశీ వారాహి మాత 26వ కుంకుమ పూజ నిర్వహించినట్లు తెలిపారు. ఉదయం నుంచే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వ్రత పూజల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. పూజల అనంతరం ముత్తైదువులకు జాకెట్ వస్త్రాలను, పసుపు, కుంకుమ, గాజులు, ప్రసాదం పంపిణీ చేసినట్లు తెలిపారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు చెరుకూరి సుబ్బన్న, అగస్త్య మంత్రోచనంతో ఈ పూజా కార్యక్రమంలో నిర్వహించారు. ఈనెల 28వ తేదీ శుక్రవారం పౌర్ణమి సందర్భంగా వివాహం కాని యువతీ యువకులకు, సంతానం లేని దంపతులకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తుల గోత్రనామాలతో ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం కంకణాలు కట్టనున్నట్లు తెలిపారు. భక్తులు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని శ్రీ కాశీ వారాహి మాత కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు.


# దోషి "షాదిక్" పై కఠిన చర్యలు తీసుకోవాలి

## - ముస్లిం జేఏసీ కన్వీనర్ ముక్తార్ అలీ డిమాండ్



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పిఠాపురానికి చెందిన పంచాయతీ రాజ్ ఏఈ నూకరాజు కుటుంబం ఆత్మహత్యకు కారణమైన నిందితుడు షేక్ సాదిక్‌పై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పెద్దాపురం ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్, స్థానిక షాహీ జామియా మసీదు అధ్యక్షుడు ముహమ్మద్ ముక్తార్ అలీ ప్రభుత్వాన్ని, పోలీసు యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక షాహీ జామియా మసీదులో జుమ్మా నమాజ్ అనంతరం ఆయన ముస్లిం సమాజాన్ని ఉద్దేశించి మాట్లాడారు. రాజమండ్రిలో నూకరాజు కుటుంబం ఆత్మహత్యకు పాల్పడటం అత్యంత బాధాకరమన్నారు. ఈ ఘటన తమను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. నూకరాజు కుటుంబ ఆత్మహత్య ఘటనను ముస్లిం సమాజం తీవ్రంగా ఖండిస్తోందన్నారు. బాధిత బాలుడు కార్తికేయ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నిందితుడు షేక్ సాదిక్ తీవ్ర ఒత్తిడి తేవడం వల్లే ఆ కుటుంబం ప్రాణాలు తీసుకుందని పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు తీవ్రమైన నేరంగా మాత్రమే కాకుండా, ఇస్లాం ధర్మానికి పూర్తిగా విరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. పరస్త్రీలతో అక్రమ సంబంధాలు గానీ, బలవంతపు మత మార్పిడులు గానీ ఇస్లాంలో పూర్తిగా నిషిద్ధమని ఆయన వెల్లడించారు. మంచిని వ్యాప్తి చేయడం, చెడును అడ్డుకోవడం మాత్రమే నిజమైన జిహాద్ అని అన్నారు. ఒక వ్యక్తి చేసిన తప్పునకు మొత్తం ముస్లిం సమాజాన్ని, ఇస్లాం మతాన్ని నిందిస్తూ సోషల్ మీడియాలో, కొన్ని యూట్యూబ్ ఛానెళ్లలో విద్వేష ప్రచారం చేయడం సరికాదని హితవు పలికారు. నేరం చేసిన వ్యక్తిని నేరస్థుడిగానే చూడాలే తప్ప, మతాన్ని ఆపాదించి సమాజంలో మత చిచ్చు పెట్టే ప్రయత్నాలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం, పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి దోషికి ఉరిశిక్ష లేదా అత్యంత కఠినమైన శిక్ష విధించి బాధిత కుటుంబానికి తగిన న్యాయం చేయాలని కోరారు. ప్రజలందరూ సంయమనం పాటిస్తూ మత సామరస్యాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మసీదు కమిటీ ప్రతినిధులు, ముస్లిం పెద్దలు, జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రీ సీతా అమ్మవారికి విశేష అలంకరణ



**చిల్లకూరు, (రాజధాని వార్తలు):** చిల్లకూరు మండల పరిధిలోని తమ్మిని పట్టణంలో వెలసియున్న శ్రీ కోదండ రామస్వామి వారి దేవస్థానంలో శ్రావణ శుక్రవారాలను పురస్కరించుకుని శ్రీ సీతా అమ్మవారికి వివిధ రకాల అలంకరణలు, కుంకుమార్చనలు, పల్లకీ సేవలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. శ్రావణ మాసం రెండవ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఉదయం శ్రీ సీతా అమ్మవారికి ధనలక్ష్మి అలంకరణ, గోపూజ నిర్వహించారు. అనంతరం సామూహిక వరలక్ష్మీ వ్రత కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సామూహిక కుంకుమార్చనలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమార్చనలు సమర్పించారు. సాయంత్రం అమ్మవారికి పల్లకీ సేవను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వి.గిరికృష్ణ, ఆలయ చైర్మన్ కోట సతీష్ యాదవ్, ధర్మకర్తలు రామయ్య, సుబ్రహ్మణ్యం, గ్రామస్థులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ వరలక్ష్మీ వ్రత కార్యక్రమానికి ఉభయ దాతలుగా కోట సతీష్ యాదవ్, శ్రీమతి వాణి దంపతులు వ్యవహరించారు. ఆలయంలో నిర్వహించిన విశేష పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో హుండీ ప్రారంభం

**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తుల హుండీని శుక్రవారం ప్రారంభించారు. ఇండియన్ ఓవర్ సీస్ బ్యాంకు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హుండీని ఆలయ అధికారి కె జగదీశ్వర రావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. దేవాలయ అభివృద్ధిలో భాగంగా భక్తుల సౌకర్యార్థం నూతన హుండీని ఏర్పాటు చేసినట్టు ఆలయ అధి కారి జగదీశ్వరరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ చంద్రశేఖర స్వామి ఆలయాల ధర్మకర్తల మండలిల సభ్యులు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.



# నాగార్జున 'గ్రీకువీరుడు' ఫేం పూజా బాత్రా స్టైలిష్ లుక్



అక్కినేని నాగార్జున సరసన గ్రీకు వీరుడు (1998), విక్టరీ వెంకటేష్ సరసన పవిత్ర ప్రేమ (1998) చిత్రాల్లో నటించారు పూజా బాత్రా. ఈ భామ అందచందాలు, స్టైల్ కంటెంట్‌కు ఇక్కడా అభిమానులు ఏర్పడ్డారు. అయితే పూజా బాత్రా ఆ తర్వాత బాలీవుడ్‌లోనే ఎక్కువ కాలం కథానాయికగా కొనసాగారు. ఇప్పుడు లేట్ ఏజ్‌లో బాత్రాజీ ఏం చేస్తున్నారు? అన్నది ఆరా తీస్తే తెలిసిన సంగతులివి.. సీనియర్ నటి కం మోడల్ పూజా బాత్రా చాలా కాలంగా విదేశాలలో సెటిలయ్యారు. అయినా భారతీయ అభిమానులకు ఇంటర్నెట్ ప్రపంచంలో నిరంతరం టచ్‌లోనే ఉన్నారు. ఇటీవల సోషల్ మీడియాలో జోరుగా ఫోటోషూట్లను షేర్ చేస్తూ హాట్ టాపిగ్గా మారుతున్నారు. తాజా పోస్ట్‌లో అద్భుతమైన స్టైల్- యూనిక్ లుక్‌తో పూజా తన అభిమానులను అలరించారు. వెస్ట్ హాలీవుడ్, కాలిఫోర్నియాలో చిత్రీకరించిన ఈ ఫోటోషూట్‌లో పూజా ధరించిన తెల్లటి క్రోషే డ్రెస్ తన అందాన్ని మరింత రెట్టింపు చేసింది. లేస్డ్ ఇన్ లైట్ అనే క్యాప్షన్‌తో బాత్రా షేర్ చేసిన ఈ లుక్ సోషల్ మీడియాలో వైరల్ గా దూసుకెళుతోంది. ఈ ప్రత్యేకమైన ఫోటో షూట్‌కు బ్రియాన్ బుచ్‌కావిట్జ్ డైరెక్టర్‌గా వ్యవహరించగా.. ఫోటోగ్రఫీ విభాగాన్ని ఏకెస్ డాట్ కామ్ ప్రతిభావంతంగా నిర్వహించింది. పూజా బాత్రా ధరించిన దుస్తులు కోస్టల్ ఫెమ్మే బ్రాండ్‌కు చెందినవి కాగా.. తను ధరించిన రింగులు రామీ బ్రూక్ బ్రాండ్‌వి. అలాగే పూజా స్టైలిష్ పాదరక్షలు 4 సెస్ డిజైన్ చేసినవి. ఈ కాంబినేషన్ మొత్తం పూజా బాత్రాకు మోడ్రన్ అండ్ రాయల్ లుక్‌ను తెచ్చిపెట్టింది. ఇన్‌స్టాలో పోస్ట్ చేసిన కొన్ని నిమిషాల్లోనే అభిమానుల నుండి దీనిపై ప్రశంసల వర్షం కురిసింది. కామెంట్ సెక్షన్ మొత్తం లవ్, ఫైర్, హార్ట్ ఎమోజీలతో నిండిపోయింది. అభిమానులు పూజాను ఎటర్నల్ బ్యూటీ, ఎలిగెన్స్ క్వీన్-అని కొనియాడుతున్నారు. కాలం మారుతున్నా ఈ బ్యూటీ గ్లామర్ - ఫిట్‌నెస్ తగ్గలేదని.. నేటికీ ట్రెండ్‌సెట్టర్‌గా నిలుస్తున్నారని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. మోడలింగ్ రంగంలో తనదైన ముద్ర వేసిన పూజా బాత్రా 1990ల చివరలో విరాసత్, నాయక్ వంటి సూపర్ హిట్ చిత్రాల ద్వారా భారతీయ సినీ ప్రేక్షకులకు బాగా దగ్గరయ్యారు. నాయక్ అనువాదం తెలుగులోను విడుదలై బాగానే ఆడింది. నటిగానే కాకుండా మోడల్‌గా పూజా సాధించిన గుర్తింపు నేటికీ సజీవంగా ఉంది. ఫ్యాషన్‌పై తనకున్న అభిరుచి- ఫిట్‌నెస్ లైఫ్‌స్టైల్ ఆమెను ఎంతోమందికి స్ఫూర్తిగా నిలబెడుతున్నాయి. ప్రస్తుతం విదేశాలలో నివసిస్తున్నా.. రెగ్యులర్‌గా తన కొత్త ప్రాజెక్ట్‌లు, ఫ్యాషన్ షూట్‌లకు సంబంధించిన విశేషాలను సోషల్ మీడియాల ద్వారా అభిమానులతో షేర్ చేసుకుంటారు. ఈ లేటెస్ట్ హాలీవుడ్ ఫోటోషూట్ ద్వారా పూజా బాత్రా మరోసారి ఫ్యాషన్ ప్రపంచంలో తన శైలికి సాటిలేనిదని నిరూపించారు. పూజా చూపుతున్న ఈ గ్లామర్ .. డ్రెస్సింగ్ సెన్స్‌కు నెటిజన్లు ఫిదా అవుతున్నారు. పూజా తిరిగి నటనలోకి వస్తున్నారా లేదా? అనేదానిపై మరిన్ని అప్ డేట్స్ రావాల్సి ఉంది.

# చిరు కోసం ఫ్యాన్స్.. రామ్ చరణ్ పలకరింపు




మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా ఫ్యాన్స్ హడావిడి ఏ స్థాయిలో ఉందో సోషల్ మీడియాలో కనిపిస్తోంది. పెద్ద ఎత్తున అభిమానులు, ఇండస్ట్రీ వర్గాల వారు చిరంజీవికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసేందుకు పోటీ పడ్డ విషయం తెల్సిందే. చిరంజీవి పుట్టిన రోజు అంటే అభిమానులకు ఒక పెద్ద పండుగ అనే విషయం తెల్సిందే. ఆ పండుగను సెలబ్రేట్ చేసుకునేందుకు ఫ్యాన్స్ రకరకాలుగా వేడుకలు నిర్వహించారు. కొందరు మెగాస్టార్ చిరంజీవి ఇంటి వద్దకు వెళ్లారు. ప్రతి ఏడాది చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా హైదరాబాద్‌లో ఉండే చిరంజీవి ఇంటికి భారీ ఎత్తున అభిమానులు వెళ్లడం కామన్‌గా జరుగుతూ ఉంటుంది. అభిమానులను ఆ రోజు అదుపు చేయడం కాస్త కష్టమే అంటారు. నేడు సైతం చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా పెద్ద ఎత్తున అభిమానులు ఆయన ఇంటికి చేరుకున్నారు. చిరంజీవిని చూసేందుకు, డైరెక్ట్‌గా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసేందుకు వెళ్లిన అభిమానులను మెగా పవర్ స్టార్ కలవడం జరిగింది.


రామ్ చరణ్ స్వయంగా ఫ్యాన్స్ వద్దకు వెళ్లి వారికి అభివాదం చేశాడు. కారులో అభిమానులకు రూఫ్ టాప్ నుంచి అభివాదం చేయడం ద్వారా అక్కడ ఉన్న వారందరినీ చరణ్ సర్‌ప్రైజ్ చేశాడు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఇటీవలే రామ్ చరణ్ కి ఆపరేషన్ అయిన విషయం తెల్సిందే. ప్రస్తుతం పూర్తి విశ్రాంతిలో ఉన్న చరణ్ ఫ్యాన్స్ కోసం ఇలా బయటకు రావడం అభినందనీయం అంటూ పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# స్పిరిట్ గొడవ.. ఒక్క లైక్‌తోనే దీపిక ఏం చెప్పాలనుకుంది?



'స్పిరిట్' నుంచి దీపికా పదుకొణె తప్పుకున్న తర్వాత చాలా రకాల కారణాలు బయటకు వచ్చాయి. ఇటీవల నిర్మాత ప్రణయ్ రెడ్డి వంగా రెమ్యునరేషన్, 8 గంటల పని, లాభాల్లో 10 శాతం వాటా లాంటి విషయాలే ఇద్దరి మధ్య లెక్క కుదరకపోవడానికి కారణమని చెప్పారు. అప్పటినుంచి దీపిక ఏమైనా స్పందిస్తారా అన్న మాట నడుస్తూనే ఉంది. ఇప్పుడు ఆమె నేరుగా ఏమీ చెప్పకపోయినా ఒక పోస్ట్‌కు లైక్ చేయడం మాత్రం మరింత వైరల్ గా మారింది. దీపిక గురించి వస్తున్న విమర్శలకు కౌంటర్‌గా ఓ జర్నలిస్ట్ చేసిన పోస్ట్‌కు ఆమె లైక్ చేశారు. హీరోలు ప్రాఫిట్ షేర్ అడిగితే పెద్దగా సమస్యగా చూడరు, కానీ ఒక హీరోయిన్ అదే అడిగితే ఎందుకు ఇంత రియాక్షన్ వస్తోందని ఆ పోస్ట్‌లో ప్రశ్నించారు. అక్కడితో ఆగకుండా ఈ మొత్తం వ్యవహారాన్ని మేల్ ఈగోతో కూడా లింక్ చేశారు. ఇక్కడ విషయం ఏంటంటే దీపిక ప్రణయ్ కామెంట్స్‌లో ఒక్క పాయింట్‌కీ నేరుగా సమాధానం ఇవ్వలేదు. 10 శాతం వాటా నిజంగానే అడిగారా, షూటింగ్ టైమింగ్స్ విషయంలో ఏం జరిగింది, రెమ్యునరేషన్ దగ్గర ఎంత గ్యాప్ వచ్చింది అన్న వాటిపై ఆమె ఇప్పటికీ సైలెంట్‌గానే ఉన్నారు. కానీ తనకు సపోర్ట్‌గా వచ్చిన పోస్ట్‌కు లైక్ చేయడంతో ఆమె ఏ వైపు నిలుస్తున్నారో కొంత అర్థమవుతోందని సోషల్ మీడియాలో చాలామంది అంటున్నారు. మరోవైపు ఒక్క లైక్‌కే అంత అర్థం కట్టాల్సిన అవసరం లేదని చెప్పేవాళ్లు కూడా ఉన్నారు. కానీ ఈ వివాదం మధ్యలోనే, అదే 10 శాతం ప్రాఫిట్ షేర్ పాయింట్‌ను డిఫెండ్ చేసిన పోస్ట్‌కు దీపిక లైక్ చేయడం వల్ల అది నార్మల్ సోషల్ మీడియా యాక్టివిటీలా కూడా కనిపించడం లేదు. ఆమె అన్ని గమనిస్తూనే ఉందని అర్థమవుతుంది. అందుకే ఆమె మాటల్లో చెప్పకుండానే ఒక చిన్న కౌంటర్ ఇచ్చారా అన్న టాక్ మొదలైంది. ఇప్పటికే 'స్పిరిట్'లో దీపిక స్థానంలో త్రిప్తి డిమ్రి వచ్చి చేరింది. షూటింగ్ కూడా ముందుకు వెళ్తోంది. మరోవైపు 'కల్కి 2' నుంచి కూడా ఆమె తప్పుకున్నారు. రెండు ప్రభాస్ సినిమాల నుంచి బయటకు వచ్చిన తర్వాత, ఇప్పుడు 'స్పిరిట్'పై నిర్మాతే బయటకు వచ్చి తన వెర్షన్ చెప్పడంతో దీపిక నుంచి కూడా ఏదో ఒక సమాధానం వస్తుందేమో అన్న ఆసక్తి పెరిగింది. ప్రస్తుతం ఆమె చేసినది ఒక లైక్ మాత్రమే. కానీ అది కూడా తనపై వచ్చిన విమర్శలను ప్రశ్నించిన పోస్ట్‌కే కావడంతో, దీన్ని చాలామంది చిన్న సిగ్నల్‌గా తీసుకుంటున్నారు. ప్రణయ్ తన వైపు కథ చెప్పేశారు. దీపిక పూర్తిగా మాట్లాడితే మాత్రం ఈ వివాదంలో మరో వెర్షన్ కూడా బయటకు వస్తుంది.

# 'ఇరుముడి' జోరు.. రెండో రోజు కూడా తగ్గట్లేదుగా



రవితేజ 'ఇరుముడి'కి మొదటి రోజు వచ్చిన టాక్ బాక్సాఫీస్ దగ్గర బాగానే పని చేస్తోంది. ఓపెనింగ్ డే క్రేజ్‌తో టికెట్ సేల్స్ ఎక్కువగా ఉండటం కామన్. అసలు సినిమా పరిస్థితి ఏంటనేది రెండో రోజు నుంచి కాస్త క్లియర్ అవుతుంది. 'ఇరుముడి' విషయంలో మాత్రం డే 2లో కూడా బుకింగ్స్ స్పీడ్ తగ్గకపోవడం ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అవుతోంది. బుక్‌మైషోలో శనివారం ఒక దశలో గంటలోనే 35.42 వేల టికెట్లు బుక్ అయినట్లు కనిపించింది. ప్రస్తుతం వైరల్ అవుతున్న ట్రాకింగ్ లెక్కల ప్రకారం రీజినల్ సినిమాల్లో గంట వ్యవధిలో నమోదైన అత్యధిక టికెట్ సేల్స్ ఇదేనని చెబుతున్నారు. పైగా ఇది మొదటి రోజు కాకుండా డే 2లో రావడం విశేషం. నిన్న ఒక దశలో 'ఇరుముడి' 32.5 వేల అవర్లీ బుకింగ్స్ వరకు వెళ్లగా.. ఇప్పుడు ఆ నంబర్ కూడా దాటేసింది. నిజానికి రవితేజ సినిమాకు ఈ స్థాయి హోల్డ్ చాలా అవసరం. గత కొంతకాలంగా ఆయన సినిమాలకు ఓపెనింగ్స్ వచ్చిన సందర్భాలు ఉన్నా, టాక్ తర్వాత అదే జోరు కొనసాగడం దగ్గరే ఇబ్బంది ఎదురైంది. 'ఇరుముడి'కి మాత్రం మొదటి షోల నుంచే ఎమోషన్, రవితేజ పర్ఫామెన్స్‌తో పాటు క్లైమాక్స్ గురించి పాజిటివ్ టాక్ రావడం ప్లస్ అయ్యింది. అదే ఇంపాక్ట్ బుకింగ్స్ మీద కనిపిస్తోంది. ముఖ్యంగా వీకెండ్ మొదలవడంతో శనివారం షోలకు డిమాండ్ పెరిగింది. ఇక్కడ మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే ఇది కేవలం ఫస్ట్ డే ఫ్యాన్స్ హంగామాతో వచ్చిన నంబర్ కాదు. రెండో రోజు కూడా గంటకు 35 వేల టికెట్లు అమ్ముడవుతున్నాయంటే కొత్తగా సినిమా చూసేందుకు వస్తున్న ఆడియన్స్ సంఖ్య బాగానే పెరుగుతున్నట్లు అర్థమవుతోంది. అదనపు షోలు, స్క్రీన్స్ పెరిగితే శని, ఆదివారాల్లో ఈ స్పీడ్ ఇంకెంత వరకు వెళుతుందన్నది చూడాలి. ప్రస్తుతం పోటీగా మరో భారీ సినిమా లేకపోవడం వల్ల మంచి టాక్ మొత్తం ఈ సినిమాకే ఉపయోగపడుతోంది. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్ సపోర్ట్ కూడా బాగానే కనిపిస్తోంది. ఒకప్పుడు ప్రేక్షకులు థియేటర్లకు రావడం తగ్గిందనే మాటలు వినిపించినా.. కంటెంట్ నచ్చితే మాత్రం వాళ్లు వస్తారనే విషయం మళ్లీ కనిపిస్తోంది. ఇప్పుడు ఆదివారం ఈ జోరు ఎక్కడికి వెళ్తుందన్నదే నెక్స్ట్. వీకెండ్ వరకు మంచి బుకింగ్స్ రావడం ఒక లెక్క అయితే, సోమవారం నుంచి అదే హోల్డ్ కనిపించడం మరో లెక్క. ప్రస్తుతం మాత్రం 'ఇరుముడి' డే 2 బుకింగ్స్ చూస్తే రవితేజకు చాలా రోజుల తర్వాత బాక్సాఫీస్ దగ్గర కావాల్సిన రన్ మొదలైనట్టే కనిపిస్తోంది.

# ఆటగాళ్లను కాదు.. ఆటతీరును మార్చాలన్నదే 'లోక్‌సత్తా' లక్ష్యం!

## - లోక్‌సత్తా వ్యవస్థాపకులు డాక్టర్ జయప్రకాశ్ నారాయణ్‌ను ఘనంగా సత్కరించిన ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి



**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** "ప్రజలే ప్రభువులు – పాలకులు సేవకులే" అనే నినాదంతో, ప్రజల చేతికి అధికారం అందించాలన్న ఉత్కృష్ట లక్ష్యంతో ఆవిర్భవించిన గొప్ప ప్రజా ఉద్యమం 'లోక్‌సత్తా' అని ఏపీ లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి కొనియాడారు. శుక్రవారం హైదరాబాద్‌లోని లోక్‌సత్తా రాష్ట్ర కార్యాలయంలో వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ జయప్రకాశ్ నారాయణ్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. నీతి, నిజాయతీలతో సీనియర్ ఐఏఎస్ అధికారిగా ప్రజల మన్ననలు పొందిన జయప్రకాశ్ నారాయణ్, తన ఉన్నత పదవికి తృణప్రాయంగా రాజీనామా చేసి 1997, ఆగస్టు 3న లోక్‌సత్తా ఉద్యమానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. నిరంకుశ పాలనా వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతూ, ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి గత మూడు దశాబ్దాలుగా లోక్‌సత్తా అలుపెరుగని పోరాటం చేస్తోందన్నారు. నేటికీ దేశవ్యాప్తంగా లోక్‌సత్తాకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందన్నారు. మురికిగా మారిన రాజకీయాలను చూసి తిట్టుకోవడం కన్నా, వాటిని ప్రక్షాళన చేసే సానుకూల మార్గాన్ని జేపీ ప్రజల ముందు ఉంచారని భీశెట్టి ప్రశంసించారు. "ఆటగాళ్లను కాదు, ఆటతీరుని మార్చాలి" అని లోక్‌సత్తా నొక్కి చెప్పిందని, పాలనా వ్యవస్థ ప్రక్షాళన బ్యాలెట్ బాక్స్ దగ్గరే మొదలవ్వాలని యువతకు పిలుపునిచ్చిందని ఆయన అన్నారు. పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడంలో జేపీ కృషి అనన్య సామాన్యమైనదని, ముఖ్యంగా 2005లో దేశంలో 'సమాచార హక్కు చట్టం' తీసుకు రావడంలో జేపీ అత్యంత నిర్ణయాత్మక పాత్ర పోషించారని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా ఎన్నో ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తూ సమాజానికి ఒక అత్యుత్తమ నాయకత్వాన్ని డాక్టర్ జయప్రకాశ్ నారాయణ్ అందించారని భీశెట్టి బాబ్జి కొనియాడారు. అదే సైద్ధాంతిక పునాదులపై జేపీ స్థాపించిన లోక్‌సత్తా పార్టీ కూడా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ నిబద్ధతతో పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయం.. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం!

## - విజయనగరంలో ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజు ఆధ్వర్యంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'



**విజయనగరం, (రాజధాని వార్తలు):** ప్రజల సంక్షేమం, ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే పరమావధిగా సాగుతున్న తెలుగు దేశం పార్టీ ప్రజాహిత పాలనకు విజయనగరం నిదర్శనంగా నిలుస్తోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుపరిపాలనా సంకల్పానికి అనుగుణంగా, ప్రజల ముంగిటకే పాలనను చేర్చే లక్ష్యంతో విజయనగరం నియోజకవర్గ కేంద్రంలో ప్రజా దర్బార్ విజయవంతంగా కొనసాగుతోంది. ఈ క్రమంలో విజయనగరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు ఆధ్వర్యంలో స్థానిక క్యాంపు కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా, ప్రజాదరణ నడుమ నిర్వహించారు. నియోజకవర్గంలోని నలుమూలల నుంచి తరలి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వినతులను ఎమ్మెల్యే గారికి నేరుగా విన్నవించుకున్నారు.

**వినతులపై సత్వర స్పందన - అధికారులకు ఆదేశాలు**

ఈ వేదికలో ప్రజా సమస్యలను అత్యంత ఓపికతో, ఆత్మీయంగా ఆలకించిన ఎమ్మెల్యే అదితి గజపతి రాజు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తక్షణమే స్పందించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి మౌలిక వసతులు, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వ్యక్తిగత సమస్యలకు సంబంధించి మొత్తం 20 వినతులు స్వీకరించారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో స్వయంగా మాట్లాడి సమస్యల తీవ్రతను వివరించారు. అర్జీదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, నిర్దేశిత గడువులోగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

**ప్రజాసేవలో రాజవంశ వారసత్వం - టీడీపీ సిద్ధాంతం**

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు మాట్లాడుతూ.. "తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచే పేదలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమాల్లో దూసుకుపోతోంది. ప్రజలకు జవాబుదారీగా ఉంటూ, వారి కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావడమే మా కర్తవ్యం. విజయనగరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే నా సంకల్పం" అని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటామని ఆమె భరోసా ఇచ్చారు.

# 25న తెలుగు సాహిత్య సాంస్కృతిక వైభవం

**విజయనగరం, (రాజధాని వార్తలు):** గిడుగు రామమూర్తి జయంతిని పురస్కరించుకుని ఈనెల 25న తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో తెలుగు సాహిత్య సాంస్కృతిక వైభవం పేరుతో రాష్ట్రస్థాయి ఉత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలుగు భాషా పరిరక్షణ సమితివ్యవస్థాపక అధ్యక్షులు మరియు శ్రీశ్రీ కళావేదిక జిల్లా కన్వీనర్ సముద్రాల గురు ప్రసాద్ పేర్కొన్నారు. ఈరోజు సాయంత్రం జి ఎస్ ఆర్ ఇంటర్నేషనల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉత్సవ నిర్వహణా ఛైర్ పర్సన్ గురాన రాధికతో కలిపి ఆహ్వాన ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25వ తేదీ ఉదయం 9 గంటలకు విజయనగరం సన్ స్కూల్‌లో జరిగే ఈ ఉత్సవానికి మండలి వెంకట కృష్ణారావు రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.త్రివిక్రమ రావు ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. తెలుగు సంస్కృతి వైభవం ప్రతిబింబించేలా నృత్య ప్రదర్శనలు, పద్య పఠనం, ఏకపాత్రాభినయం తదితర అంశాలు ఉంటాయని పేర్కొన్నారు. గేట్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్ పర్సన్ గురాన రాధిక మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో జరిగే ఉత్సవం విజయవంతంగా జరగడానికి



పూర్తిస్థాయిలో సహకరిస్తామని, గేట్ చారిటబుల్ ట్రస్ట్ మూడు దశాబ్దాలుగా విజయనగరంలో సేవా రంగంలో గుర్తింపు పొందిందని, భవిష్యత్తులో కూడా సాహిత్య సాంస్కృతిక పరిరక్షణకు తోడ్పడతామని పేర్కొన్నారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి, శ్రీశ్రీ కళావేదిక, సమైక్య భారతి, అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి సమితి సంయుక్తంగా నిర్వహించిన ఈ సమావేశంలో సమైక్య భారతి జాతీయ సమన్వయకర్త పి.కన్నయ్య,శ్రీశ్రీ కళా వేదిక జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గొర్లె వెంకట సీతారామమూర్తి, సాలూరు సంతోషి, లింగాల నర్సింగరావు, డిమ్స్ రాజు, సుభద్ర దేవి, ఈపు విజయకుమార్, కాగుపాటి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్‌టీయూ పత్రిక బలోపేతానికి కె.వి.రమణ సేవలు అభినందనీయం : ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి

**భద్రాచలం, (రాజధాని వార్తలు):** పీఆర్‌టీయూ పత్రిక ఉపసంపాదకులు కె.వి. రమణ పత్రికా రంగంలో అందిస్తున్న సేవలు అభినందనీయమని పీఆర్‌టీయూ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. భద్రాచలంలోని పీఆర్‌టీయూ ప్రాంతీయ కార్యాలయంలో కె.వి.రమణను నాయకులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు, విద్యారంగానికి సంబంధించిన అంశాలను సమర్థవంతంగా వెలుగులోకి తీసుకురావడంలో కె.వి. రమణ చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. పీఆర్‌టీయూ పత్రికను మరింత బలోపేతం చేయడంలో ఆయన సేవలు ప్రత్యేకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిక్షం గౌడ్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు శంకర్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు నరసయ్య, ప్రధాన కార్య



దర్శి ప్రభాకర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ధనికొండ శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి తోటమల్ల సురేష్‌బాబు, తన్నీరు శ్రీను తదితరులు పాల్గొన్నారు. అనంతరం కె.వి.రమణకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామకృష్ణ, డి.శ్రీనివాస్, ఎస్.ఎస్. రవి, వివిధ మండలాల అధ్యక్షులు, జిల్లా, రాష్ట్ర బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పి.ఎస్ పరిధిలో గ్రామాలను సందర్శించిన డి.ఎస్.పి ఆర్.గోవిందరావు

## - ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాబోయే ఎన్నికలు సజావుగా జరగడానికి గ్రామాల ప్రజలు సహకరించాలి

## - డి.ఎస్.పి ఆర్.గోవిందరావు, సి.ఐ ఎస్.సన్యాసి నాయుడు, ఎస్.ఐ కే.కిరణ్ కుమార్ నాయుడు





**గజపతినగరం, (రాజధాని వార్తలు):** స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలను బొబ్బిలి సబ్ డివిజన్ డి.ఎస్.పి ఆర్ గోవిందరావు, సి.ఐ ఎస్.సన్యాసి నాయుడుల ఆధ్వర్యంలో శుక్రవారం సందర్శించినట్లు గజపతినగరం ఎస్.ఐ కే.కిరణ్ కుమార్ నాయుడు విలేకరులకు తెలియజేశారు. గజపతినగరం మండలంలో గల కె.ఎస్.ఆర్ పురం, లింగాలవలస, రామన్నపేట, ముచ్చర్ల, కేంగువ, లోగిస, తుమ్మికాపల్లి గ్రామాలను సందర్శించడం జరిగిందని ఎస్.ఐ కే.కిరణ్ కుమార్ నాయుడు తెలియజేశారు. త్వరలో జరగబోయే ఎన్నికల సందర్భంగా గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి గ్రామస్తులకు డి.ఎస్.పి గోవిందరావు, సి.ఐ సన్యాసినాయుడు, ఎస్సై కిరణ్ కుమార్ నాయుడులు అవగాహన కల్పించారు. అనంతరం జిన్నాం గ్రామ యువతకు చట్టాల పైన, డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయి, రోడ్డు ప్రమాదాలు మొదలైన అంశాలపై అవగాహన ఏర్పరిచి వాటికి సంబంధించిన చట్టాల తీవ్రత ఏవిధంగా ఉంటుందో తెలియజేయడం జరిగిందని ఎస్.ఐ కే.కిరణ్ కుమార్ నాయుడు చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీ పార్టీ మండల యువజన విభాగ అధ్యక్షులు జన్మదిన వేడుకలు



**పెళ్లకూరు, (రాజధాని వార్తలు):** మండలంలోని చింతపూడి గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల యువజన విభాగ అధ్యక్షులు సాగి జితేంద్ర జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా మండల వైసీపీ నాయకులు ఆయనను శాలువాతో సత్కరించి పూలబొకే ఇచ్చి హృదయ పూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వరిని ప్రార్థించారు. ఈ కార్యక్ర మంలో వైసీపీ నాయకులు అట్ల గోపాల్,బండి బాలు, టి.జె.ఎస్ మణి నాయుడు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దైవ స్వభావంతో ఆధ్యాత్మిక భావాన్ని అలవర్చుకోవాలి

## - రచయిత అధ్యయనకారుడు టీవీఎల్ ప్రసాద్

**గూడూరు, (రాజధాని వార్తలు):** ప్రతి ఒక్కరూ దైవ స్వభావంతో కూడిన ఆధ్యాత్మిక భావాన్ని అలవర్చుకోవాలని రచయిత, అధ్యయనకారుడు టీవీఎల్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం గూడూరు రెండో పట్టణంలోని స్వర్ణ భారత్ నగర్‌లో ముత్తూట్ ఎంక్రెడ్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 2026 శ్రీ వరలక్ష్మి వ్రతం సందర్భంగా ముద్రించిన 'శ్రీ వరలక్ష్మి వ్రతకల్పం' పుస్తకాలను టీవీఎల్ ప్రసాద్ దంపతులు విడుదల చేసి ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. మహిళా సాధికారతకు కుట్టు మిషన్లు, విద్యార్థులకు విద్యా సామగ్రి అందించడంతో పాటు మహిళలు, చిరు వ్యాపారులకు తక్కువ వడ్డీకి రుణాలు అందిస్తూ ముత్తూట్ ఎంక్రెడ్ సంస్థ సామాజిక సేవలో ముందుండటం అభినందనీయమన్నారు. పండుగల సందర్భంగా పూజా పుస్తకాలను ఉచితంగా అందించడం మంచి కార్యక్రమమని



పేర్కొన్నారు. అనంతరం శ్రీ మహాలక్ష్మమ్మ, శ్రీ రాజరాజేశ్వరి, శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానాల్లో భక్తులకు వ్రతకల్పం పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముత్తూట్ ఎంక్రెడ్ లిమిటెడ్ మేనేజర్ ఉడతా శశిధర్, సిబ్బంది ఉస్మాన్, శ్రావణి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ అభ్యర్థులకు అండగా కూటమి ప్రభుత్వం

## - ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్



**గూడూరు, (రాజధాని వార్తలు):** డీఎస్సీలో ఇటీవల ఎంపికైన గూడూరు పట్టణం మాళవ్య నగర్‌కు చెందిన ఉపాధ్యాయుడి నివాసాన్ని గూడూరు ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ సందర్శించారు. డీఎస్సీ నియామకాలపై వైసీపీ చేస్తున్న ఆరోపణలపై ఉపాధ్యాయుడితో మాట్లాడి, ఆయన ఉద్యోగం సాధించేందుకు పడిన కష్టాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా కష్టపడి చదివి డీఎస్సీలో ఉద్యోగం సాధించానని, తమది నిరుపేద కుటుంబమని, ఉద్యోగం రావడంతో కుటుంబమంతా ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. డీఎస్సీ ఎంపిక ప్రక్రియలో ఎలాంటి అక్రమాలు జరగలేదని, కష్టపడి చదివిన తమ ఎంపికను రాజకీయ ప్రయోజ నాల కోసం అపహాస్యం చేయడం బాధాకరమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ.. డీఎస్సీ పరీక్షకు ముందే నియామక ప్రక్రియను అడ్డుకునేందుకు పెద్ద సంఖ్యలో కేసులు వేసినా, వాటన్నింటినీ ఎదుర్కొని కూటమి ప్రభుత్వం 140 రోజుల్లో డీఎస్సీ ప్రక్రియను పూర్తి చేసిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలోని ప్రభుత్వం డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వైసీపీ చేస్తున్న ఆరోపణలు, ప్రచారాలతో ఉద్యో గులు మనోవేదనకు గురికావద్దని, ధైర్యంగా విధులు నిర్వహిస్తూ ఉన్నత స్థానాలకు ఎదగాలని సునీల్ కుమార్ సూచించారు. కష్టపడి డీఎస్సీ సాధించిన నిరుపేద యువతను రాజకీయ ప్రయోజనాల కోసం విమర్శించడం సరైనది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి బిల్లు చెంచురామయ్య, జిల్లా అధికార ప్రతినిధి అబ్దుల్ రహీం, నాయకులు మాజీ కౌన్సిలర్ ఎన్ వి రత్నం, సుధాకర్ రాజు తదితరులు ఉన్నారు.

# 24న చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి

## - ఉపాధి హామీ పనులు కల్పించాలి



**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** 24న చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని అంగేరి పుల్లయ్య పిలుపునిచ్చారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం సామాజిక చైతన్య యాత్ర ఊరందూరు, జింగిలిపాలెం, నారాయణపురం, పెంకులపాడు గ్రామాల్లో పర్యటించినట్లు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు అంగేరి పుల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 15వ తేదీ నుంచి నియోజకవర్గ వ్యాప్తంగా సామాజిక శంఖారావం– పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టిన సంగతి అందరికీ విధితమే అని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా దళిత కాలనీలలో ఎన్నో సమస్యలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. దళితులు నివసిస్తున్న ప్రాంతాల్లో దురదృష్టవశాత్తు ఎవరైనా మరణిస్తే వారి అంత్యక్రియలు చేయడానికి స్మశాన స్థలాలు లేకపోవడంతో పంట కాలువల గట్లు మీద అంత్యక్రియలు చేయవలసిన దుస్థితి ఏర్పడిందని, ఒకవేళ స్మశానాలు ఉంటే దారి లేకపోవడంతో పంట పొలాలను తొక్కుకుంటూ పడుతూ, లేస్తూ స్మశానానికి వెళ్లాల్సిన పరిస్థితులు ఉన్నాయని అన్నారు. ఇవే కాకుండా మురుగు కాలువలు, త్రాగునీరు వంటి మౌలిక వసతులు కూడా కరువయ్యాయని ఆయన మండిపడ్డారు. ముఖ్యంగా ఊరందూరు, నారాయణపురం, టి.ఎం.వి కండ్రిగ పంచాయతీల పరిధిలో ఉన్న గ్రామాలను శ్రీకాళహస్తి మున్సిపాలిటీ పరిధిలో కలుపుతూ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అయితే అక్కడ నివసిస్తున్న గ్రామస్తులు మా గ్రామాలను మున్సిపాలిటీలో కలపొద్దు అంటూ కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు. అయితే ఈ గ్రామాల పరిధిలో అన్ని పనులు సజావుగా సాగుతున్నప్పటికీ పేద ప్రజలకు అండగా నిలిచే ఉపాధి హామీ పనులను మాత్రం అధికారులు అటకెక్కించేశారు. దీనివలన గ్రామాల్లో నివసించే పేద ప్రజలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇకనైనా ఆర్డిఓ, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఈ గ్రామాల్లో నివసించే వారికి ఉపాధి హామీ పనులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె.వి.పి.ఎస్ నాయకులు గంధం మణి, పెనగడం గురవయ్య, గురునాథం, గురవయ్య, ఈశ్వరయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భూముల రీ సర్వే అనంతరం అర్హులైన రైతులందరికీ పాస్ పుస్తకాలు

## - నకిలీ పాస్ పుస్తకాలను రద్దు చేస్తాం : మంత్రి పొంగులేటి

**జగిత్యాల, (రాజధాని వార్తలు):** భూముల రీ సర్వే అనంతరం అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు అందించేలా చర్యలు తీసుకుంటామని, నకిలీ పాస్ పుస్తకాలను గుర్తించి రద్దు చేస్తామని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నకిలీ పాస్ పుస్తకాల ఆధారంగా అర్హతలేని వారంతా రైతుబంధు ప్రయోజనాలు పొందారని అన్నారు. భూ రీసర్వే అనంతరం నిజమైన రైతుల హక్కులను పరిరక్షిస్తూ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు. జగిత్యాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి భూమి పూజ చేశారు. జగిత్యాల నియోజకవర్గ ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులతో జరిగిన సమావేశంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా



పొంగులేటి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం జిల్లాకు 70 గ్రామాల్లో భూముల రీ సర్వే జరుగుతున్నదని, ఏడాదిన్నర కాలంలో రాష్ట్రవ్యాప్తంగా రీ సర్వేను పూర్తి చేస్తామన్నారు.

# ఆరోగ్య శాఖలో అక్రమాలపై విచారణ

## - అడిషనల్ డైరెక్టర్‌పై క్రిమినల్ కేసు నమోదు

**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకుల కార్యాలయం (డీహెచ్)లో ఉద్యోగాల పేరుతో వసూళ్లకు పాల్పడిన ఘటనల మీద క్రిమినల్ కేసులు కూడా నమోదయ్యాయి. దీనిపై సర్కారు స్పందిస్తూ.. తక్షణ విచారణకు ఆదేశించింది. ఈ మేరకు రెండు కమిటీలను నియమించింది. వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ నేతృత్వంలోని కమిటీ శుక్రవారం విచారణ ప్రారంభించింది. మరో కమిటీ అంతకు ముందే విచారణ మొదలుపెట్టినట్లు వైద్యశాఖ వర్గాలు తెలిపాయి.

**ఇన్‌వార్డులో వినతిపత్రం ఇవ్వాలన్నా లంచమే!**

ప్రజారోగ్య విభాగంలో అవినీతి ఎంతలా పేరుకుపోయిందంటే.. చివరికి ఇన్‌వార్డు సెక్షన్‌లో ఓ వినతి పత్రం ఇవ్వాలన్నా డబ్బులు ఇవ్వాల్సిన పరిస్థితి. ఇటీవల డీహెచ్‌లో ఒక విభాగా?ధిపతికి తెలిసిన వాళ్లు ఓ విజ్ఞాపన పత్రం ఇచ్చేందుకు వెళ్లగా.. అది తమ పరిధిలోకి రాదని, డీహెచ్‌లోని ఇన్‌వార్డ్‌లో ఇవ్వాలని వారికి సూచించారు. అక్కడ రూ.500 ఇస్తే కానీ ఆ రిక్వెస్ట్ లెటర్ తీసుకోలేదు. ఈ విషయం ఆ విభాగాధిపతికి తెలిసి ఆశ్చర్య పోయారు. అలాగే, ప్రొబేషన్ పీరియడ్ తర్వాత సర్వీస్ రెగ్యులరైజేషన్ కోసం వచ్చే నర్సింగ్ స్టాఫ్‌లో ప్రతీ ఒక్కరి నుంచి రూ.5 వేల నుంచి రూ.10 వేలు వసూలు చేస్తున్నారు. ఇక విజిలెన్స్ విభాగం నుంచి ఫైలు కదలాలంటే కాసులు గుమ్మరించాల్సిందే. రొటీన్‌గా అయ్యే పనులకు సైతం డబ్బులు చెల్లించాల్సి వస్తుండంతో విసుగు చెందిన ఉద్యోగులు ప్రభుత్వానికి వరుసగా ఫిర్యాదులు చేశారు. దీనిపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. విచారణ జరుగుతున్న క్రమంలోనే స్టాఫ్‌నర్స్, అటెండర్ ఉద్యోగాలు ఇప్పిస్తాంటూ డీహెచ్ కార్యాలయపు అదనపు డైరెక్టర్, మరో ఇద్దరూ కలసి పలువురి వద్ద రూ.19.50 లక్షలు వసూలు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఎంతకూ ఉద్యోగాలు రాకపోవడం, అడిగితే నిర్లక్ష్యపు సమాధానాలు చెప్పడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో అడిషనల్ డైరెక్టర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఈ తతంగం వెలుగులోకి



రావడంతో ప్రభుత్వం మరో విచారణ కమిటీని నియమించింది. ఈ కమిటీ శుక్రవారం విచారణ ప్రారంభించింది. ఉద్యోగాల పేరిటఎంత మంది నుంచి డబ్బులు తీసుకున్నారు? ఎంత వసూలు చేశారు? ఎవరెవరి పాత్ర ఉంది? అన్న కోణా ల్లో దర్యాప్తు ప్రారంభమైంది. వాస్తవానికి ఈ ఏడాది జనవరిలోనే ఈ దందాపై ఎఫ్ఐఆర్ నమోదైంది. ఆ విషయాన్ని డీహెచ్ రవీంద్ర నాయక్‌కు పోలీసులు తెలియజేసినా.. ప్రభుత్వానికి, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జడ్‌చోంగ్థుకు తెలియకుండా ఆయన దాచిపెట్టినట్లు విచారణలో వెల్లడైంది. దీన్ని క్రిస్టినా చోంగ్థు సీరియస్‌గా తీసుకున్నట్లు సమాచారం.

**ధైర్యం చేసి ముందుకొస్తున్న బాధితులు**

తాజాగా నర్సింగ్ సెక్షన్‌లో డిప్యూటేషన్‌పై పనిజేస్తున్న ఓ సూపరింటెండెంట్ మీద కూడా ప్రభుత్వానికి ఫిర్యాదులందాయి. ప్రభుత్వం విచారణ కమిటీని నియమించిందన్న విషయం తెలియగానే అధికారులు పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను చకచకా క్లియర్ చేసినట్లు సమాచారం. కేవలం రెండు రోజుల్లోనే 200కు పైగా ఫైళ్లను క్లియర్ చేశారని అక్కడి ఉద్యోగులు చెబుతున్నారు. నెలల కొద్దీ తిరుగుతున్నా కదలని ఫైళ్లు.. సర్కారు విచారణ మొదలుపెట్టగానే గంటల వ్యవధిలో క్లియర్ చేస్తుండటంపై బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# చిన్నారెడ్డిని సస్పెండ్ చేయండి

## - డబ్బులిస్తే కాంగ్రెస్‌లో సీటు ఇస్తారని మాట్లాడుతున్నారు

## - ఖర్గేకు ఎమ్మెల్యే మేఘారెడ్డి ఫిర్యాదు



**న్యూఢిల్లీ/వనపర్తి, (రాజధాని వార్తలు):** వనపర్తి కాంగ్రెస్‌లో కొద్దిరోజులుగా కొనసాగుతున్న అంతర్గత విభేదాలు ఢిల్లీకి చేరాయి. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఫిర్యాదు చేశారు. చిన్నారెడ్డి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని.. ఆయన్ను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయాలని కోరారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులతో కలిసి శుక్రవారం ఢిల్లీలో ఖర్గేకు లిఖితపూర్వక ఫిర్యాదును అందజేశారు. కాంగ్రెస్ సముచిత స్థానం కల్పించినప్పటికీ, ఆయన పార్టీ ప్రతిష్ఠను దిగజార్చేలా మాట్లాడుతున్నారని ఖర్గేకు మేఘారెడ్డి వివరించారు. ఇప్పటివరకు 8 సార్లు ఎమ్మెల్యే, ఓసారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆయనకు కాంగ్రెస్ అవకాశం కల్పించిందన్నారు. ప్రస్తుతం ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా క్యాబినెట్ హోదా ఇచ్చినట్లు చెప్పారు. అయినప్పటికీ చిన్నారెడ్డి కాంగ్రెస్‌ను కించపరిచేలా.. డబ్బులు ఇస్తే కాంగ్రెస్‌లో సీటు ఇస్తారని మాట్లాడుతున్నారని ఖర్గే దృష్టికి తీసుకెళ్లారు. చిన్నారెడ్డి వ్యాఖ్యలపై ఇప్పటికే పార్టీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్ మల్లు రవికి, టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్‌కు ఫిర్యాదు చేసిన మేఘారెడ్డి.. శనివారం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌లకు కూడా ఫిర్యాదు చేయనున్నారు. అందజేసినట్లు చెప్పారు. కన్న తల్లిలాంటి పార్టీనే విమర్శిస్తున్న చిన్నారెడ్డిని సస్పెండ్ చేసే వరకు పోరాడతానని స్పష్టం చేశారు.

# దళిత ప్రజల సమస్యలు పరిష్కరించండి



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** దళిత ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సామాజిక శంఖారావంలో భాగంగా పెద్దాపురం మండలం బి తాటిపర్తి గ్రామంలో సర్వే నిర్వహిం చారు. ఈ సర్వేలో అనేక సమస్యలు ఉన్నాయని ప్రాంత ప్రజలు సర్వే బృందానికి వివరించారు. దళితులకు కమ్యూనిటీ భవనం నిర్మించాలని, ఇళ్ల స్థలాలు లేని వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, అనేక మంది పెన్షన్ కోసం ఎదురు చూస్తున్నారని, వారికి పెన్షన్ ఇప్పించాలని, ఉపాది హామీ కార్డులు గ్రామంలో పూర్తిగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏవి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దళిత ప్రాంతాల్లో సమస్యలు పరిష్కారం కోసం ఆగస్టు 24వ తేదీన అన్ని కలెక్టరేట్ల వద్దా జరిగే ధర్నాలో పాల్గొవాలని కోరారు. ఈ సర్వేలో నాయకులు నేలపాల సూరిబాబు, కేదారి నాగు, మాగాపు నాగు, రొంగల వీర్రాజు, దారపురెడ్డి సత్యనారాయణ, శ్రీను, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# అన్నవరం ఆర్టీసీ బస్టాండ్‌లో మంత్రి ఆకస్మిక తనిఖీ

## - స్త్రీ శక్తి పథకంపై మహిళా ప్రయాణికులతో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాటామంతీ



**అన్నవరం, (రాజధాని వార్తలు):** రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నవరం ఆర్టీసీ బస్టాండ్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్టాండ్‌లోని మహిళా ప్రయాణికులతో మంత్రి నేరుగా మాట్లాడి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో అమలవుతున్న స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు తీరుపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఏడాది కాలంగా పథకం ద్వారా అందుతున్న ప్రయోజనాలపై మహిళా ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం బస్టాండ్‌లో ప్రయాణికులకు అందుతున్న మౌలిక సదుపాయాలు, వసతులపై మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలను మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. అనంతరం బస్టాండ్‌లోని క్యాంటీన్‌ను సందర్శించిన మంత్రి, ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, ఇతర సిబ్బందితో కలిసి అల్పాహారం స్వీకరించారు. ఈ సందర్భంగా కార్మికులతో ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలు, విధి నిర్వహణకు సంబంధించిన అంశాలను తెలుసుకున్నారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ఆర్టీసీ సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు.

**RAJADHANI CLASSIFIEDS Ad. Call**
**9440662699, rajadhanivartalu.com**

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- , అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మండడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, దోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎవ్లాటిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్స్ కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మీ సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# ఈ ఏడాది మరో 3వేల టీచర్ పోస్టుల భర్తీ : మంత్రి లోకేశ్

**అమరావతి, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో ఈ ఏడాది డీఎస్సీ ద్వారా మరో 3 వేల పోస్టులు భర్తీ చేయబోతున్నామని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. విద్యామంత్రిగా తాను బాధ్యతలు చేపట్టాక రాష్ట్రంలో 10 వేల స్కూళ్లలో వన్ క్లాస్ వన్ టీచర్ విధానాన్ని అమల్లోకి తీసుకు వచ్చామని తెలిపారు. ఇప్పటికే డీఎస్సీ ద్వారా 16వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థను దేశంలో నంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఉద్ఘాటించారు ఇందుకోసం ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులంతా కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. శనివారం విజయనగరం దాసన్న పేట జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి మంత్రి లోకేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. విద్యావ్యవస్థలో ప్రజాప్రభుత్వం తీసుకు వచ్చిన సంస్కరణలు పూర్తి అయ్యాయని మంత్రి లోకేశ్ వెల్లడించారు. ఇక పూర్తిగా అభ్యసనా ఫలితాలపైనే ఉపాధ్యాయులంతా దృష్టిసారిం చాలని సూచించారు. ఇకపై నెలకోసారి క్లస్టర్ కాంప్లెక్స్ మీటింగ్‌లో పాల్గొని ఉపాధ్యాయుల క్షేత్రస్థాయి సమస్యలు తెలుసుకుంటానని చెప్పుకొచ్చారు. సంస్కరణల కారణంగా గత ఏడాది అద్భుతమైన ఫలితాలు వచ్చాయని వివరించారు. ఇది తొలిమెట్టు మాత్రమేనని అన్నారు. నూరుశాతం ఫలితాల సాధనపై దృష్టిసారించాలని ఆదేశిం చారు. ఇన్నోవేటివ్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో ఒత్తిడి లేని విధంగా మెళకువలు నేర్పాలని దిశానిర్దేశం చేశారు. యువగళం పాదయాత్ర సమయంలో కర్నూలు జిల్లాలో తాను పర్యటిస్తున్న సమయంలో ఉపాధి కోసం పిల్లాపాపలతో వలస వెళ్లే కుటుంబాలను చూశానని మంత్రి లోకేశ్ వ్యాఖ్యానించారు. 'పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను గమనించాను. విద్యారంగంలో సంస్కరణలు తీసుకు రావాలని ఆనాడే నిర్ణయించుకున్నా. అత్యంత సవాళ్లతో కూడిన విద్యాశాఖ ఎందుకని చాలామంది సన్నిహితులు నన్ను అడిగారు. సమాజంలో మార్పు తీసుకు రావడం విద్య ద్వారానే సాధ్యమని నమ్మే వ్యక్తిని నేను. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల్లో విభిన్న నేపథ్యం కలిగిన వారు అధికంగా ఉంటారు. వారిని జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది. విశాఖపట్నంలో ఓ ప్రైవేటు స్కూలు టీచర్ చిన్నారిపై చేయి చేసుకోవడంతో చిన్నారి చనిపోయిన బాధాకరమైన ఘటన నన్ను కలచివేసింది. పిల్లలను కంటికి రెప్పలా చూసుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది. కాలం మారింది. విద్యార్థులు ప్రశ్నించే రోజులు వచ్చాయి. క్రిటికల్, ఎనలిటిక్ థింకింగ్, అసెస్‌మెంట్, కరిక్యులమ్ మార్పులు, బెస్ట్ ప్రాక్టీసెస్ కోసం క్లస్టర్ మీటింగ్స్



నిర్వహిస్తున్నాం. చిన్నారులకు గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ అందించాల్సిన బాధ్యత మనపై ఉంది. ఉపాధ్యాయులు సమ్మేటివ్, ఫార్మేటివ్ టెస్ట్, ఫలితాలపై శ్రద్ధ వహించాలి' అని లోకేశ్ సూచించారు. 'రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను సింగపూర్, ఫిన్లాండ్ పంపాం. అక్కడ టీచర్ల నేర్చుకున్న ఉత్తమ బోధనా పద్ధతులను రాష్ట్రంలో అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి శనివారం నో బ్యాగ్ డేగా ప్రకటించాం. సంస్కరణల ఫలితంగా గత ఏడాది అద్భుతమైన ఫలితాలు సాధించాం, ఇది తొలిమెట్టు మాత్రమే. నూరుశాతం ఫలితాల సాధనే లక్ష్యంగా ప్రతి ఉపాధ్యాయుడు పనిచేయాలి. పిల్లలు ఆనందకరమైన, ఆటపాటల వాతావరణంలో చదువుకోవాలన్నదే నా ఆలోచన. మన ఆలోచనలు, విధానాలు విద్యార్థి కేంద్రంగా మాత్రమే ఉండాలి. లీప్ యాప్‌లో ప్రతి టీచర్ తమ సలహాలను నమోదు చేయాలి. క్రియేటివ్ క్లబ్, లీడర్‌షిప్ క్లబ్, లాంగ్వేజ్ క్లబ్, మ్యాథ్, సైన్స్ క్లబ్, గ్రీన్ క్లబ్, స్పోర్ట్స్ క్లబ్, యాంటీ డ్రగ్స్ క్లబ్ (ఈగల్ క్లబ్)లపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలి. క్రమం తప్పకుండా వృత్తిపరమైన అభివృద్ధి సెషన్ల ద్వారా ఉపాధ్యాయులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి' అని లోకేశ్ సూచించారు. 'ఇటీవల ఒక కొడుకు సొంత తల్లిని చంపేశాడు. మరో చోట పిల్లలు టీచర్‌పై దాడిచేసిన ఘటన కూడా చోటు చేసుకుంది. జనరేషన్ల మధ్య సెన్సిటివిటీ పెరిగింది. మూడు తరాలు మారాయి. పిల్లలు మారుతున్నారు. వారి ఆలోచన విధానాన్ని అర్థం చేసుకోవాలి. ఇలాంటి పరిస్థితుల్లో నైతిక విలువల ఆవశ్యకతను గుర్తించి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావు ద్వారా విలువలతో కూడిన విద్యపై ప్రత్యేక పాఠ్యాంశాలు తయారు చేయించాం. ఇదే సమయంలో తల్లిదండ్రులు, మహిళలను గౌరవించడంపై విద్యార్థులకు చిన్నతనం నుంచే శిక్షణ ఇవ్వాలి. విద్యార్థులపై ఒత్తిడి తగ్గించే టెక్నిక్స్‌పై టీచర్లు శ్రద్ధ వహించాలి. నూరుశాతం ఫలితాల సాధనే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలి, మీకు అండగా నేనుంటా, రాబోయే ఐదేళ్లలో దేశంలోని ఇతర రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా అత్యుత్తమ విద్యావిధానానికి అందరూ కలసికట్టుగా పనిచేయాలి' అని మంత్రి లోకేశ్ సూచించారు. ఈ సమావేశంలో సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఏఈ నూకరాజు భార్య మీనా మృతదేహం లభ్యం



**ఇంటర్‌నెట్ డెస్క్:** పిఠాపురం పంచాయతీరాజ్ శాఖ ఏఈ నూకరాజు భార్య మీనా మృతదేహం శనివారం లభ్యమైంది. ఆత్మహత్య చేసుకున్న 7 రోజుల తర్వాత ఆత్రేయపురం మండలం మూలస్థానం అగ్రహారం దగ్గర గోదావరిలో మీనా మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. గత ఆదివారం రాత్రి భార్య, కుమార్తె, మనవడితో సహా నూకరాజు తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రోడ్‌కం రైలు బ్రిడ్జిపై నుంచి గోదావరి నదిలో దూకారు. మనవడు కార్తికేయ నదిలో ఈదుకుంటూ ప్రాణాలతో బయట పడ్డాడు. ఈ నెల 17వ తేదీన నూకరాజు, 20వ తేదీన సౌజన్య మృతదేహాలు లభ్యమయ్యాయి.

**నిందితుడు సాదిక్ ఖాన్ అరెస్ట్..**

ఏఈ నూకరాజు కుటుంబం ఆత్మహత్య కేసులో నిందితుడు సాదిక్ ఖాన్ పోలీసులకు పట్టుబడినట్టు తెలిసింది. గత కొద్ది రోజులుగా తప్పించుకు తిరుగుతున్న అతడిని ఢిల్లీలో అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అతడిని పట్టుకునేందుకు కాకినాడ, రాజమహేంద్రవరం నుంచి పది ప్రత్యేక బృందాలు వెళ్లాయి. హైదరాబాద్, బెంగళూరు, కోల్‌కతా, ముంబయి, ఢిల్లీలో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టాయి. ఆరు రోజులుగా అణువణువూ గాలించాయి. ఈ క్రమంలో నిందితుడు ఢిల్లీలో పోలీసులకు పట్టుబడినట్టు తెలిసింది.

# రోడ్లు, బ్రిడ్జి పనుల వేగం పెంచాలి : మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో సీఆర్ఐఎఫ్ రోడ్లు, సేతుబంధన్, రైలు ఓవర్ బ్రిడ్జ్ పనుల్లో వేగం పెంచాలని ఉన్నతాధికారులను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు. శనివారం సచివాలయంలో రోడ్లు, భవనాల శాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఉమ్మడి జిల్లాల్లో నియోజకవర్గాల వారీగా పనుల పురోగతి మరింత మెరుగుపడాల్సి ఉందన్నారు. ఇప్పటి వరకు 3,918 కి.మీ రోడ్లకు రూ.5,159 కోట్లతో 316 పనులు మంజూరు అయ్యాయని వివరించారు. 2025-26లో రూ.868 కోట్లతో 422.36 కి.మీ రోడ్ల పనులు చేపట్టామని తెలిపారు. హై లెవెల్ బ్రిడ్జిలు, ROB పనులు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. మిర్యాలగూడ, నంది పహాడ్ బ్రిడ్జి పనులు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. నార్కట్‌పల్లి బ్రిడ్జి పనుల పురోగతిపై ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో మరింత కష్టపడి పని చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. 2026, డిసెంబర్ నాటికి సచివాలయంలో సోలార్ కార్ పార్కింగ్ పనులు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. రూ.



26.81 కోట్ల అంచనా వ్యయంతో సోలార్ కార్ పార్కింగ్ పనులు చేపడుతున్నట్లు చెప్పారు. సోలార్ పార్కింగ్‌తో సచివాలయానికి 90 వేల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని వివరించారు. దీంతో నెల వారీ విద్యుత్ బిల్లులో 16 శాతం ఆదా అవుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan